మన
నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com
epaper.manananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 125 | 25 శనివారం, జూలై 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

# తెలంగాణ అభివృద్ధికి ప్రవాసులు సహకరించాలి

## కాలిఫోర్నియా పర్యటనలో మంత్రి సీతక్క పిలుపు



**హైదరాబాద్,జూలై24 నేషనలిస్ట్ వాయిస్:**

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలన్న బాపూజీ స్ఫూర్తితో ప్రవాసులు తెలంగాణ గ్రామీణాభివృద్ధికి సహకరించాలని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కోరారు. కాలిఫోర్నియా పర్యటనలో భాగంగా ఫ్రీమాంట్‌లో ఇండియన్ ఓవర్‌సీస్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని ప్రసంగించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు.




# 20 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు

## సనాతన ధర్మంలో ప్రతి తిథీ ప్రత్యేకమైనదే

### నేడు తొలి ఏకాదశి

### తిథి...యోగనిద్రలోకి శ్రీ మహావిష్ణువు

**తిరుమల,జూలై24 నేషనలిస్ట్ వాయిస్:**

భారతీయ సనాతన ధర్మంలో ప్రతి తిథికి ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, శాస్త్రీయ, తాత్విక ప్రాముఖ్యత ఉంది. వాటిలో ఆషాఢ శుక్ల ఏకాదశి. అనగా తొలి ఏకాదశి. దీనిని అత్యంత పవిత్రమైన పర్వదినంగా పరిగణించ బడుతుంది. ఈ రోజునే శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి ప్రవేశిస్తారని, ఈరోజు నుంచే చాతుర్మాస్య వ్రతాలు ప్రారంభ మవుతాయని పురాణాలు పేర్కొం టున్నాయి. శ్రీమహావిష్ణువు అనుగ్రహాన్ని కోరుతూ, చాతుర్మాస్య సాధనకు సంక ల్పించి, ఉపవాసం, జపం, ధ్యానం, దానం, సత్సంగం ద్వారా మన జీవితాన్ని పవిత్రం చేసుకోవడమే తొలి ఏకాదశి యొక్క నిజమైన సందేశం. ఈసారి తొలి ఏకాదశి 25వ తేదీ శనివారం జరుపుకుంటారు. సూర్యోదయం వేళ ఏ తిథి ఉంటే దానిని పరిగణలోకి తీసుకుం టారు.

మిగతా 2లో





# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**ఓఆర్ఆర్ లోపల ప్రభుత్వ భూముల గుర్తింపు**

**పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల భూముల సేకరణ**

**క్యూర్ పరిధిలో ఇళ్ల నిర్మాణంపై సీఎం రేవంత్ సమీక్ష**

**హైదరాబాద్,జూలై24 నేషనలిస్ట్ వాయిస్:**

నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు.

మిగతా 2లో



# విద్యార్థుల నిరసనలపై ప్రభుత్వ తీరు గర్హనీయం

- మోడీ ప్రభుత్వంపై మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి సోనియా
- వైఫల్యాలను ఏకరవు పెడుతూ ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ,జూలై24 నేషనలిస్ట్ వాయిస్:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. విద్యా వ్యవస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, విద్యార్థుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయక పోవడాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు సోనియాగాంధీ ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యా వ్యవస్థలో తీవ్రమైన వైఫల్యాలు వెలుగులోకి వచ్చినప్పటికీ సదరు కేంద్ర మంత్రి బాధ్యత వహించకుండా పదవిలో ఇంకా కొనసాగుతున్నారని సోనియా గాంధీ ధ్వజమెత్తారు. గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా 152 పేపర్ లీక్ ఘటనలు జరిగాయని ప్రస్తావించారు. జాతీయ పరీక్షల నిర్వహణ వ్యవస్థలో లోపాలపై మోదీ ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే



- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం
- విద్యార్థులపై కేసులను ఎత్తివేయాల్సిందే
- కేంద్రమంత్రులకు తేల్చి చెప్పిన సిజెపి ప్రతినిధులు

**న్యూఢిల్లీ,జూలై24 నేషనలిస్ట్ వాయిస్:**

నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత తీసుకోవాలంటూ పట్టుబడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు కొందరు కేంద్ర మంత్రి జేపీ నడ్డా, జితేందర్ సింగ్‌లతో శుక్రవారం సమావేశమయ్యారు. నీట్ సహా విద్యా వ్యవస్థలో కీలక అంశాలపై చర్చించారు.

మిగతా 2లో

# కాక్రోచ్ ఆందోళనలకు బీఆర్ఎస్ సంఘీభావం

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

## ఇందిరాపార్క్ ధర్నాలో కెటిఆర్ డిమాండ్




**హైదరాబాద్,జూలై24 నేషనలిస్ట్ వాయిస్:**

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమా నుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబు దారీతనం కోరుతోందని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరపున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు.

# మకరధ్వజ్ గేట్ వద్ద విపక్ష ఎంపిల ఆందోళన

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు విపక్షాల డిమాండ్



**న్యూఢిల్లీ,జూలై24 నేషనలిస్ట్ వాయిస్:**

నీట్ యూజీ సహా దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న పరీక్షల పేపర్ లీక్ వ్యవహారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీవ్ర దుమారానికి దారి తీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం సహా ప్రధాని నరేంద్ర మోదీ సభాముఖంగా క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. ఈ అంశంపై చర్చకు ముందుగా మంత్రి ప్రధాన్ తప్పనిసరిగా రాజీనామా చేయాల్సిందేనని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు.



# గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

**వారందరికి కెటిఆర్ 2 కోట్ల చొప్పన చెల్లించాలి**

**బర్త్‌డే రోజయినా అబద్దాలు మాట్లడకుండా ఉండలేదు**

**మీడియా సమావేశంలో మండిపడ్డ పిసిసి చీఫ్**

**హైదరాబాద్,జూలై24 నేషనలిస్ట్ వాయిస్:**

బీఆర్ఎస్ హయాంలో గ్లోబరీనా సంస్థ విద్యార్థుల చావుకు కారణమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. 28 మంది విద్యార్థుల ప్రాణాలు పోయేందుకు ఆ సంస్థ కారణం కాదా? అని ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీసం బర్త్‌డే రోజైనా కెటిఆర్ అబద్దాలు మాట్లాడకుండా ఉంటే మంచిదన్నారు. గ్లోబరీనా సంస్థ రిపోర్టును బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేదన్నారు.

మిగతా 2లో

# ఢిల్లీ ఆందోళన ముసుగులో అరచాక శక్తులు



- పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు
- పోలీసులు, జర్నలిస్టులపై దాడులకు తెగించారు
- నిజమైన విద్యార్థుల చేతుల్లో రాళ్లు ఎక్కడినుంచి వచ్చాయి
- విపక్షాలు పార్లమెంట్‌కు రాకుండా ఎగదోసే కార్యక్రమం చేశాయి
- దుష్ప్రచారం చేస్తున్న పాక్‌కు చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లు సీజ్
- గతంలో అన్ని రాష్ట్రాల్లో పేపర్లు లీక్ అయితే వారంతా రాజీనామా చేశారా
- మీడియా సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,జూలై24 నేషనలిస్ట్ వాయిస్:**

ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో మతతత్వ, కమ్యూనిస్ట్ శక్తులు అరాచకం సృష్టించాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. అలాగే పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్ర కూడా చేశారని మండిపడ్డారు. అందులో భాగంగానే దేశ వ్యతిరేక నినాదాలు చేశారని ఆరోపించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. పోలీసులు, జర్నలిస్టులపై దాడులతో పాటు అసభ్యంగా ప్రవర్తించారని వివరించారు. పోలీసుల తలలు పగిలినా ఎక్కడా ఫైరింగ్ చేయలేదని గుర్తు చేశారు. ఈ సమయంలో 118 మంది పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితుల్లో అరాచక శక్తులపై తప్పనిసరిగా పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని వివరించారు.

## జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ప్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ప్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు పక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

మొదటిపేజీ తరువాయి

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

దాదాపు గంటన్నరపాటు ఈ చర్చలు జరిగాయి. తమ డిమాండ్లను సీజేపీ లిఖితపూర్వకంగా ప్రభుత్వం ముందుంచింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని సీజేపీ ప్రతినిధులు స్పష్టం చేశారు. పేపర్ లీక్ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటుకు ర్యాలీ నిర్వహించిన విద్యార్థులపై పెట్టిన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించాలని స్పష్టం చేశారు. ఇందుకు కేంద్ర మంత్రులు స్పందిస్తూ తమకు ఒక రోజు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో, రేపు మరోసారి భేటీ అయ్యేందుకు ఇరు వర్గాలు నిర్ణయించాయి.

## అనాజిపురంలో విద్యుత్ ఘాతంతో రైతు మృతి

**పెన్ పహాడ్, జూలై 24 నేషనలిస్ట్ వాయిస్:**




సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మట్టపల్లి వెంకన్న (49) అనే రైతు తన వ్యవసాయ పొలంలో బోర్‌వెల్ మోటారును సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి (కరెంట్ షాక్) గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.స్థానికుల కథనం ప్రకారం.. వెంకన్న వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లారు. అక్కడ బోర్‌వెల్ మోటారు పని చేయకపోవడంతో దానిని పరిశీలిస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంపాదిస్తూ కుటుంబానికి ఆసరాగా ఉన్న యజమాని అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. ప్రమాదానికి గల పూర్తి వివరాలు పోలీసుల సమగ్ర విచారణలో తెలియాల్సి ఉంది.

## పీర్జాదిగూడలో ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

### గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా ఇద్దరు విద్యార్థులకు స్కూల్ ఫీజుల చెల్లింపు

### మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి జూలై 24**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పుట్టినరోజు పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన,మాట్లాడుతూ మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన దూరదృష్టి కలిగిన నాయకుడని, కొనియాడారుఐటీ, పారిశ్రామిక, పట్టణాభివృద్ధి రంగాల్లో తెలంగాణను దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు ఆయన చేసిన కృషి చిరస్మర ణీయమని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల కల్పన, మున్సిపల్ సేవల ఆధునికీకరణ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ఆదర్శనీయమని అన్నారు.రాజకీయ నాయకుడిగానే కాకుండా సమాజ సేవకు ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తిగా కేటీఆర్ ఎన్నో సేవా కార్యక్రమాలకు ప్రేరణగా నిలిచారని, ఆయన జన్మదినాన్ని ప్రతి ఏడాది సేవా దినోత్సవంగా నిర్వహించడం బీఆర్ఎస్ కార్యకర్తల సంప్రదాయంగా మారిందని పేర్కొన్నారు. 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన సుబ్రత్ పరిహరి, కిరణ్ కులకర్ణి కుటుంబాల ఇద్దరు విద్యార్థుల స్కూల్ ఫీజులను చెల్లించి వారి విద్యాభ్యాసానికి అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా టి ఎక్స్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వందలాది మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోగా, పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, నాయకులు జావీద్ ఖాన్, ఆకుల.మధుకర్,శ్యామలశ్రీనివాస్, శ్యామలసాయిలు, ఆంజనేయులు, బాలరాజు కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, నర్సిరెడ్డి, రాంరెడ్డి, గడీల జగన్ రెడ్డి, రాయల అశోక్, జోసెఫ్ రెడ్డి, సతీష్, బుల్లెట్ శంకర్, చిర్ర సంతోష్, పాశం నరేంద్రర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, విజయ్,మల్లం వెంకటేష్, ప్రవీణ్ రెడ్డి, సాగర్ రెడ్డి, అశోక్ రెడ్డి, నారాయణ రెడ్డి, సాయి శెట్టి, కోల శ్రీనివాస్, శంకరయ్య, సత్యం, మధు, శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

మొదటిపేజీ తరువాయి

దీని వెనుక కేటీఆర్ హస్తం ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. నీట్ పేపర్ లీకైన నెలన్నరకు ఆయన నిద్రలేచారని మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. నల్ల చొక్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నిరసన చేశారు' అని అన్నారు. విద్యార్థుల ఉద్యమంపై కేసీఆర్ ఇప్పటిదాకా ఒక్క స్టేట్‌మెంట్ ఇవ్వలేదని విమర్శించారు.

మొదటిపేజీ తరువాయి

# ఢిల్లీ ఆందోళన ముసుగులో అరచాక శక్తులు

నీట్ పేపర్ లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని అన్నారు. అందుకే ఈ విషయంలో అందరికంటే ప్రధాని మోదీ ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. పేపర్ లీక్ చేసిన నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీబీఐ ఇప్పటికే 11 మంది ఫ్యాకల్టీతో సహా 17 మందిని అరెస్ట్ చేశారని వివరించారు. విద్యార్థుల ఆందోళనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రదాన్ క్షమాపణలు చెప్పారని అన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించి.. వాటి ఫలితాలు కూడా ప్రకటించారని వివరించారు. పాకిస్థాన్ నుంచి సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారని అన్నారు. అందుకే ఆ దేశానికి చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను కేంద్రం బ్లాక్ చేసిందని చెప్పారు.

## విద్యార్థులకు బాగా చదువుకొని పాఠశాలకు పేరుతెవాలి

### - సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్ లో పంపిణీ

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట జూలై 24**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని దాత జీ.స్వప్న అన్నారు.శుక్రవారం విద్యుత్ శాఖ వారి సహకారంతో ఒక్కొక్క విద్యార్థికి 7 నోటు పుస్తకాలను 31 విద్యార్థులకు మూడే రవి నాయక్,ఆధ్వర్యంలో పంపిణీ అనంతరం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని నేడు ప్రతి పరీక్షలలో వారు సత్తా చూపించాలని గుర్తు చేశారు. సేవ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు రవి నాయక్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మనిషి రెడ్డి ఉపాధ్యాయులు రవి, ఆసిఫ్, వెంకటేశం ,శిల్ప, విజయశ్రీ, జయశ్రీ, గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు, ఉప సర్పంచ్ మల్లేశం, సెక్రటరీ నాంపల్లి, వార్డు సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు




## నేడు కొత్తగూడెంలో జరిగే స్కాలర్‌షిప్ బకాయిల రౌండ్ టేబుల్ సమావేశానికి తరలిరండి.

### -మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్.

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జులై 24.**



నేడు కొత్తగూడెంలో జరిగే స్కాలర్‌షిప్ బకాయిల రౌండ్ టేబుల్ సమావేశానికి తరలిరావాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఒక్క విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకూడదని అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాక వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల హక్కుల సాధనలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గల కమ్మవారి కళ్యాణ మండపంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం నిర్వహిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిల సాధన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొంటున్నారని తెలిపారు.నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు,కళాశాలల యాజమాన్యాలు,అధ్యాపకులు, విద్యార్థి సంఘాల నాయకులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## మంగళివారిపేట పీహెచ్‌సీ భవనం త్వరలో వైద్యశాఖకు అప్పగింత

### ఎంపీడీవో అద్వైత పరిశీలన.. బావిలో కనిపించిన మొసలి తరలింపునకు అటవీ శాఖ చర్యలు

**ఖానాపూర్, జూలై 24 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖానాపూర్ మండలంలోని మంగళివారిపేట గ్రామంలో పలు అభివృద్ధి పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీమతి అద్వైత శుక్రవారం పరిశీలించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి సుజాత, గ్రామ కార్యదర్శి యుగేందర్‌తో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవనాన్ని సందర్శించి, భవన దాత కటా ఎలియాతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీ భవనాన్ని వీలైనంత త్వరగా వైద్యశాఖకు అప్పగించే అంశంపై చర్చించగా, కొద్ది రోజుల్లోనే భవనాన్ని అధికారికంగా అప్పగిస్తామని దాత కటా ఎలియా హామీ ఇచ్చారు. భవనంలో మిగిలి ఉన్న ఫ్లోరింగ్, మరుగుదొడ్ల నిర్మాణం, ప్రహరీ గోడ వంటి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ పనులకు సంబంధించిన అంచనాలను పంచాయతీరాజ్ శాఖ ఏఈ ఉదయ్ సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం గ్రామంలోని ఓ బావిలో మొసలి కనిపించిన ప్రాంతాన్ని ఎంపీడీవో పరిశీలించారు. ఈ విషయమై సర్పంచ్, గ్రామ కార్యదర్శితో కలిసి ఉప అటవీ పరిధి అధికారితో (డిప్యూటీ రేంజ్ ఆఫీసర్) ఫోన్‌లో మాట్లాడారు. అటవీ శాఖ రెస్క్యూ బృందం అదే రోజు మొసలిని సురక్షితంగా బావి నుంచి బయటకు తీసి తగిన ప్రాంతానికి తరలించేందుకు చర్యలు చేపడుతుందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మొసలి ఉన్న ప్రాంతానికి ఎవరూ వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అటవీ శాఖ అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఎంపీడీవో అద్వైత సూచించారు.

## మకరధ్వజ్ గేట్ వద్ద విపక్ష ఎంపిల ఆందోళన

ఈ మేరకు శుక్రవారం పార్లమెంట్ ప్రాంగణంలోని మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు నిరసన చేపట్టారు. 'ప్రధాన్‌ను తొలగించాలి' అనే బ్యానర్లతో నినాదాలు చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం పార్లమెంట్‌ను కుదిపేస్తోంది. వరుసగా ఐదో రోజు శుక్రవారం పార్లమెంట్‌లోని 'మకర్ ద్వార్' వద్ద ఇండియా కూటమి ఎంపీలు నిరసన ప్రదర్శన కొనసాగించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, లేదా ఆయనను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని విపక్ష ఎంపీలు ప్లకార్డులు చేతబూని నినాదాలతో హోరెత్తించారు. మొదటిపేజీ తరువాయి

# కాక్రోచ్ ఆందోళనలకు బిఆర్ఎస సంఘీభావం

25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. మొదటిపేజీ తరువాయి

## సనాతన ధర్మంలో ప్రతి తిథీ ప్రత్యేకమైనదే

దీంతో తొలి ఏకాదశి శనివారంగా పరిగణిస్తారు. భవిష్య పురాణం ప్రకారం.. చాతుర్మాస్య వ్రతం తొలి ఏకాదశి నుంచే ప్రారంభమవుతుంది. ఈ నాలుగు నెలలు జపం, ధ్యానం, దానం, విష్ణు ఆరాధన, పురాణ పారాయణం చేస్తే అనేక రెట్లు పుణ్యఫలం లభిస్తుందని పేర్కొంది. తొలి ఏకాదశి మనకు కేవలం ఆహారాన్ని తగ్గించడం మాత్రమే కాదు, అహంకారం, కోపం, లోభం, అసూయ వంటి అంతరంగ దోషాలను తగ్గించుకోవాలని బోధిస్తుంది. భగవంతునికి దగ్గర కావడానికి ముందు మన మనస్సును పవిత్రం చేసుకోవాలనే సందేశాన్ని ఈ పర్వదినం అందిస్తుంది.

మొదటిపేజీ తరువాయి

# విద్యార్థుల నిరసనలపై ప్రభుత్వ తీరు గర్హనీయం

ప్రైవేట్ కాంట్రాక్టర్ల చేతుల్లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహణను ఉంచడం వల్లే ఈ పరీక్షల విశ్వసనీయత దెబ్బతిందని ఆరోపించారు. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానాలు అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని కూడా సోనియా గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న యువతను దేశ భవిష్యత్తుగా చూడాల్సిందిపోయి దేశద్రోహులుగా చూస్తున్నారని ధ్వజమెత్తారు. జులై 20వ తేదీన విద్యార్థులపై టియర్ గ్యాస్ ప్రయోగించడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# విద్యార్థులకు ఢిల్లీ యూనివర్సిటీ అడ్వయిజరీ జారీ

### జంతర్ మంతర్ ఆందోళనకు దూరంగా ఉండాలి

### యూనివర్సిటీల తీరుపై మండిపడ్డ రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,జూలై24 నేషనలిస్ట్ వాయిస్:**

జంతర్‌మంతర్ వద్ద జరుగుతున్న సీజేపీ నిరస నలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఢిల్లీ విశ్వవిద్యాలయం జారీ చేసిన అడ్వైజరీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రజాస్వామ్య హక్కులను వినియోగిస్తున్న విద్యార్థులను బెదిరించడం అంగీకారయోగ్యం కాదని మండిపడ్డారు. విద్యార్థుల హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్న వారే భవిష్యత్తులో జవాబుదారీగా నిలవాల్సి వస్తుందని రాహుల్ హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజాస్వామ్య హక్కులను వినియోగిస్తున్న విద్యార్థులను బెదిరించే హక్కు మీకెవరిచ్చారంటూ ప్రశ్నించారు. సమయం వచ్చినప్పుడు దీనికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఢిల్లీ వర్సిటీని ఎంపీ రాహుల్ గాంధీ హెచ్చరించారు. కాగా, నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో జంతర్‌మంతర్ వద్ద కొనసాగుతున్న నిరసనల దృష్ట్యా ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులకు భద్రతా సూచనలు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జంతర్‌మంతర్‌లో నిరసనలు కఠిన నియంత్రణలో ఉంటాయని పేర్కొంది. చట్టవిరుద్ధంగా నిర్వహించే సభలు, ఆందోళనల్లో పాల్గొంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి రావచ్చని హెచ్చరించింది.

మొదటిపేజీ తరువాయి

# తెలంగాణ అభివృద్ధికి ప్రవాసులు సహకరించాలి

సీఎం కృషికి చేయూతగా ప్రవాసులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు, ఉపకారవేతనాలు, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల కల్పనకు చొరవ చూపాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మహిళల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఢిల్లీలో సీజేపీ విద్యార్థులకు మద్దతుగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి, ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రతినిధులు సందీప్ వంగల, నెమలి మాధవ, శ్రీనివాస్ రామసహాయం, గూడూరు రవీందర్ రెడ్డి, గీతా చౌదరి తదితరులు పాల్గొన్నారు. మొదటిపేజీ తరువాయి

# 20 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు

**భద్రాద్రి కొత్తగూడెం,జూలై24 నేషనలిస్ట్ వాయిస్:**

సింగరేణి బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే సంస్థ ఉనికికే తీవ్ర ప్రమాదమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. భద్రాద్రి జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, గతంలో వేలంలో పాల్గొనకపోవడం వల్లే రెండు బొగ్గు బ్లాకులు ప్రైవేటు పరం అయ్యాయని, తమ ప్రభుత్వం వచ్చాక ఈ పరిస్థితిని మార్చి సింగరేణిని వేలం పాటల్లో పాల్గొనేలా అనుమతులు ఇచ్చామని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా రాబోయే 20 సంవత్సరాలకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగానే ఈ క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేరుకుపోయిన బకాయిలను తాము అధికారంలోకి వచ్చాక సమన్వయంతో సరిచేస్తున్నామని స్పష్టం చేశారు. పదేళ్ల క్రితం బిఆర్ఎస్, బిజెపిలు అధికారంలో ఉన్నప్పుడు నోరు మెదపకుండా, తాడిచెర్ల బ్లాక్‌ను అడ్డుపెట్టుకుని ఇప్పుడు సింగరేణిపై నకిలీ ప్రేమ ఒలకబోస్తున్నారని, ఈ విషయాన్ని కార్మికులు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్‌కు తగ్గట్టుగా సరైన ప్రణాళికలు రూపొందించకపోవడం వల్లే నేడు తీవ్ర బొగ్గు కొరతను ఎదుర్కోవాల్సి వస్తోందని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు.

# కళాశాలల బంద్ విజయవంతం

**రాయికల్, జూలై 24(మన నేషనలిస్ట్)**

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జ్ లతో గాయపడిన విద్యార్థులకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం ఎన్ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్ బందు పిలుపుమేరకు రాయికల్ పట్టణంలోని జూనియర్ కళాశాలల బందు విజయవంతమైంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కి కారకులైన వారిపై అదేవిధంగా లీకేజ్ గా నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ కేంద్రంగా విద్యార్థులు జంతర్ మంతర్లో ధర్నా చేస్తుంటే విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అత్యంత దారుణమని బాధను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్,మున్సిపల్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కాంగ్రెస్ నాయకులు అల్లే పురుషోత్తం, సుధ వేణి మురళి గౌడ్,అనుమండ్ల తేజ,కాశ వేణి రాజేష్,గట్టు నవీన్,పడిగెల నరసింహ,కొత్తపెల్లి అరవింద్, శ్రీరాముల సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# నీట్ పేపర్ లీకేజీపై ఢిల్లీలో రాహుల్ గాంధీ పోరాడేది తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా?

**కరీంనగర్ లో విద్యార్థి సంఘాల నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ లు చేపిస్తోంది.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.**

**కరీంనగర్ లో బీజేపీ కనుసన్నల్లో పరిపాలన.**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించి సంబంధిత శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను తొలగించాలని దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న పోరాటం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా, అదే డిమాండ్ కరీంనగర్ లో వామపక్ష ఇతర విద్యార్థి సంఘాలు ఆందోళన నిర్వహిస్తుంటే ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పి విద్యార్థి సంఘాల నేతలను అక్రమంగా,ముందస్తుగా, ఆందోళన ప్రదేశాల్లో అరెస్టులు చేపించడాన్ని సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పేపర్ లీక్ అయినప్పటి నుండి దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఉద్యమాలు నిర్వహిస్తున్నాయని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేకపోవడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఇతర సంస్థల వారు,సామాజిక వేత్తలు గత మూడు రోజుల క్రితం దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తుంటే వారిపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఆదేశాలతో ఆందోళన కారులపై పాషవికంగా లాఠీఛార్జ్ చేసి,బాష్పవాయువు ప్రయోగించి, పెల్లేట్ల వర్షం కురిపించి నిరసన కారుల ముఖం,ఛాతీ,మెడ,భుజాల్లో బుల్లెట్స్ ను దింపడం దుర్మార్గమని,ఆ పోరాటంలో ఒక అమ్మాయి మృతి చెందడం అత్యంత బాధాకరమని శ్రీనివాస్ అన్నారు. ఆ ఆందోళన ను చూసి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వయంగా ప్రధాని ఇంటి ముందు ఆందోళనకు దిగడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే అంశంపై ఆందోళన చేసిందని,ఒక్క విద్యార్థి సంఘాలు పోరాటాలు చేస్తే మాత్రం రాష్ట్ర ప్రభుత్వం వారిని ఎందుకు అరెస్ట్ చేస్తుందో, ఉద్యమాలను ఎందుకు అణచివేస్తుందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కరీంనగర్ లో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం కాదు బీజేపీ కనుసన్నల్లో పరిపాలన సాగుతుందని, కాంగ్రెస్ కేవలం కీలు బొమ్మలాగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ కు పిలుపునిస్తే ఎక్కడా కూడా విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేయలేదని,కేవలం కరీంనగర్ లో మాత్రమే బీజేపీ



నేతలు చెప్పినట్లు ఇక్కడి పోలీసులు నడుస్తున్నట్లుగా అనుమానం కలుగుతుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇక నుండైనా అక్రమ అరెస్టులు చేయవద్దని,విద్యార్థి సంఘాలు నిర్వహించే ఉద్యమాలు కేవలం విద్యార్థుల భవిష్యత్ కోసమే తప్ప స్వార్థ రాజకీయాలు చేయడానికి కాదనే విషయం పాలక ప్రభుత్వాలు గుర్తుంచుకోవాలని పంజాల శ్రీనివాస్ హితవు పలికారు.

# విద్యార్థులపై పోలీసుల దాడినిఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్కూళ్ల బంద్

**విద్యార్థులపై జరిగిన పోలీసుల,దాడిని తీవ్రంగా ఖండిస్తూ**

**కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసన**

**కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ ఆధ్వర్యంలో,**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 24**

పెద్దగోపతి గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మరియు అనంతారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో బంద్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఊటుకూరి రంజిత్ మాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, నీట్ పరీక్షకు సంబంధించిన అవకతవకలపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, నేషనల్ టెస్ట్ ఏజెన్సీ ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పోలీసుల దాడి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఊటంకించారు. కాంగ్రెస్ పార్టీ వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతుంది" అని అన్నారు.విద్యార్థులపై జరిగిన దాడిని ఖండిస్తూ, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నేషనల్ ట్రేడింగ్ యూనియన్ కార్పొరేషన్ విద్యార్థి సంఘ నాయకులు కూడ పాల్గొన్నారు



# ప్రపంచాన్నిశాసిస్తున్న ఆరవ అవయవం

**(ఎస్ ఎం బాషా,సీనియర్ జర్నలిస్టు)**

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

రాముడి చేతిలో బాణం,
కన్నయ్య చేతిలో సుదర్శన చక్రం,
భీముడి చేతిలో భారీ గద,
పరశురాముడి చేతిలో గొడ్డలి,
అర్జునుడి చేతిలో గాండీవం,
వృద్ధుడికి మూడవ చేయిలా కర్ర...
అలాగే, డిజిటల్ యుగపు మనిషి చేతిలో...
స్మార్ట్‌ఫోన్ అనేది మానవ శరీరానికి ఆరవ అవయవం!
పిల్లల చేతుల్లో కూడా...
వారి ఆరోగ్యాన్ని పాడుచేసే తెలివైన శత్రువు అది.
నిన్నటి వరకు పుస్తకం ఒక అద్భుతమైన నేస్తం...
నేడు, మొబైల్ సంతోషానికి చిహ్నంగా మారింది.
చేతిలో డిజిటల్ ఫోన్ లేకపోతే...
ఈ డిజిటల్ మానవాళి ఉన్మాదంలో పడుతోంది...
అది మనుషులను పిచ్చివారిని చేస్తోంది...
నేడు ప్రపంచాన్ని శాసిస్తున్న ఆరవ అవయవం అదే!
రావణుడికి పది తలలు ఉన్నట్లు...
ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన స్మార్ట్‌ఫోన్‌కు...
వాట్సాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్..
ఇలా ఎన్నో వేదికలు...
సోషల్ మీడియా వ్యసనాలు...
చేతుల్లో మిగిలేది భావోద్వేగాల బూడిదే.
ఆపదను కౌగిలించుకోవద్దు,
మానసిక రుగ్మతలను ఆహ్వానించవద్దు!
పరిమితులకు లోబడితే అది పురోగతి...
అవసరానికి వాడితే అది అభివృద్ధి...
దుర్వినియోగం చేస్తే అది మానసిక అనారోగ్యం...
వ్యసనంగా మారితే వ్యక్తిత్వ పతనం...
తెలివిగా, వివేకంతో వాడితే అది గొప్ప మిత్రుడు...
అతిగా వాడితే మానసిక శూన్యత...
అది లేకపోతే ఊపిరి ఆగిపోయినట్లు...
ఇది మానవాళికి వరమా లేక శాపమా!



# కే టి ఆర్ 50 వ జన్మదిన వేడుకలు

**రాయికల్,జులై 24 (మన నేషనలిస్ట్)**

తెలంగాణా రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) గారి 50 వ జన్మదినం శుభ సందర్భంగా రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్. యస్ పార్టీ ఆధ్వర్యంలో రాయికల్ మండల కేంద్రంలో గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య రిత్యా చికిత్స పొందుతున్న పేషేంట్లకు పండ్ల పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ ఛైర్మన్ కట్కం రవీందర్, వైస్ ఛైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, మండల మరియు పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలిగేటి అనిల్,ఆంజనేయ ఆలయ ఛైర్మన్ దాసరి గంగాధర్, కౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్, నాయకులు గోపి రాజారెడ్డి ,కొయ్యాడి మహిపాల్ రెడ్డి,బత్తిని భూమయ్య, నాగరాజు, భూమగౌడ్,గడ్డం గంగారెడ్డి,శ్రీరాముల సత్యనారాయణ, మారంపెల్లి సాయికుమార్, కన్నక మహేందర్, మంద రమేష్,రాజేందర్ గౌడ్, ఆదిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, మురళి, విష్ణు, రఘునాథ్, భూక్య లక్ష్మీ, సంతోష్ రావు,కోలరాజు, రాజేశ్వర్ రావు, అనుమల్ల సత్యం, గంగమల్లయ్య, లక్ష్మణ్, చిన్నా,రాజేందర్ రెడ్డి,శ్రీకాంత్,సత్యంగౌడ్, రవి గౌడ్, శ్రీను నాయక్, తిరుపతి, బిక్షపతి, అశోక్,రాంచంద్రం, వినోద్, మహేష్, అజ్జు, మహేందర్ యాదవ్, కోల రవి, నర్సయ్య, తిరుపతి రెడ్డి, కోక్కుల రంజిత్, శ్రీధర్, ఇంద్రాల లక్ష్మణ్, రాజేంధర్, తిరుపతి, సత్యనారాయణ, నవీన్ మరియు భారీ సంఖ్యలో బి.ఆర్.యస్ శ్రేణులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో శాకంబరిదేవి ఉత్సవాలు

**నేషనలిస్ట్ వాయిస్ ఆల్విన్ కాలనీ.**

ఆషాడ మాసం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శాకాంబరీ దేవి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా దేవాలయంలోని అమ్మవారిని పండ్లు, కూరగాయలతో అలంకరించడం జరిగింది. రేపు అనగా శనివారం రోజున భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలియజేసారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని యొక్క కృపాకటాక్షులకు పాత్రులు కాగలరు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్, షౌకత్ అలీ మున్నా, రఘురాం రెడ్డి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా ఉపాధ్యాయ విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

**గంపలగూడెం నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వము విద్యార్థులకు అందిస్తున్నటువంటి వివిధ రకాల సంక్షేమ పథకాల గురించి, విద్యార్థుల యొక్క ప్రగతి, పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాలను ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడమే ఉపాధ్యాయ విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ముఖ్య ఉద్దేశమని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రే గళ్ళ వీరారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఘనమైన ఉపాధ్యాయ విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మండల స్థాయి ఆత్మీయ సమావేశ వేడుకల్లో ఏఎంసీ చైర్మన్ రేగళ్ల లక్ష్మీ అనిత, ఎంఈఓ పివిడిఎల్ నరసింహారావు, గంపలగూడెం పోలీస్ స్టేషన్ అధికారులు జి అనిల్, కే శశిధర్, టిడిపి నాయకులు, విద్యార్థులు , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రగతి, శిక్షణ, భవిష్యత్ లక్ష్యాలపై తల్లిదండ్రులతో చర్చించడమే ఈ ఉపాధ్యాయ విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ముఖ్య ఉద్దేశమని నెమలి, పెనుగొలను ప్రధానోపాధ్యాయులు డి చంద్రం, దుర్గాప్రసాద్ లు అన్నారు.




# ఈ పెట్రోలు బంకు కు సబ్సిడీ మినహాయింపు లేక మూత

**రాయికల్,జులై 24( మన నేషనలిస్ట్)**

రాయికల్ పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోలు బాంక్ గత అనేక సంవత్సరాలుగా మూత పడి ఉంది సొసైటీ పెట్రోలు బాంక్ ల వలన నాణ్యతతో కూడిన పెట్రోలు డీజిలు లభిస్తుందనే నమ్మకంతో ప్రజలు అధికంగా ఇదే బాంక్ కు వినియోగించుకోనే వారు కానీ అనేక సంవత్సరాలుగా మూత పడి నిరుపయోగంగా ఉంది,రైతులకు,ప్రజలకు ఉపయోగపడుతుంది అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వినియోదారుల పెట్రోల్ బాంక్ నిరుపయోగంగా ఉండడంతో ప్రజలు రైతులు అసౌర్యానికి గురిఅవుతున్నారు . పెట్రోలు డీజిలు సబ్సిడీ ఇవ్వక మూత గతంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెట్రోలు బాంక్ లకు గతంలో కేంద్ర ప్రభుత్వం నుండి ప్రవైట్ బాంక్ లతో సమానంగా కొనుగోలు చేసిన పెట్రోలు డిజిలీకి సబ్సిడీ వచ్చేది అని కానీ ప్రస్తుతం సొసైటీ ల వినియోగదారులు పెట్రోల్ బాంక్ లు సబ్సిడీ రాకపోవడం బాంక్ నష్టాలలో నడవడం వలన మూసివేయడం జరిగిందని రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సి ఈ ఓ రవి కుమార్ తెలిపారు

# సూర్య తండాకు కొత్త డీటీఆర్‌లు.. విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి అడుగు

**ప్రధానమంత్రి డీఏ-జీజీయూఏ పథకం కింద ప్రారంభం.. సర్పంచ్ బానోతు రాఘవేంద్ర కృషి ఫలితమని గ్రామస్తుల హర్షం..**

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 24:ప్రజాశక్షి.**



గీసుకొండ మండల పరిధి లో సూర్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కీలక ముందడుగు పడింది. ప్రధానమంత్రి ధర్తి ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (ణూ–జీ+ఖూ) పథకం కింద టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో సూర్య తండా, రత్తిరాం తండాకు చెందిన నల్లాల బావి ప్రాంతాల్లో నూతన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు) ఏర్పాటు చేసి శుక్రవారం ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన డీటీఆర్‌లను సాంప్రదాయబద్ధంగా కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ బానోతు రాఘవేంద్రను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర మాట్లాడుతూ, సూర్య తండా ప్రజలు ఎన్నో ఏళ్లుగా తక్కువ వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక లోడ్ వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో పలుమార్లు చర్చించి, గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా నిరంతరం కృషి చేసిన ఫలితంగానే ఈ డీటీఆర్‌ల మంజూరు సాధ్యమైందన్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులోకి రావడంతో విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా ఉండటంతో పాటు తక్కువ వోల్టేజ్ సమస్యలు తగ్గి, గృహ వినియోగదారులు, రైతులకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తమ కృషి నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధే లక్ష్యం

# నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రతి డివిజన్‌లో అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ నగరపాలక సంస్థ 25వ డివిజన్ సుభాష్‌నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకులి మేయర్ శంకుస్థాపన చేశారు. అనంతరం లి12వ డివిజన్ రామచంద్రపూర్ కాలనీ లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా సీసీ డ్రెయిన్ల నిర్మాణం, ప్రజలు సౌకర్యవంతంగా రాకపోకలు సాగించేలా నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం, ప్రతి ఇంటికి తాగునీరు అందేలా పైప్‌లైన్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా కరీంనగర్ నగరంలోనూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నగర అభివృద్ధిలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని, చేపట్టిన పనులను సంరక్షిస్తూ పరిశుభ్రమైన పరిసరాలను కాపాడాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి నిర్ణీత



గడువులో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ ఆదేశించారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు కూడా దశలవారీగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌లి, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు 25వ డివిజన్ కార్పొరేటర్ గంట శ్రీనివాస్ 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీలి, మున్సిపల్ అధికారులు, బీజేపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

- పైపులైన్ లీకేజీలు, అక్రమ నల్లా కనెక్షన్లను అరికట్టాలి

- ఎల్‌ఎండీ నీటి నిల్వలపై నిత్య పర్యవేక్షణ.. నీటి పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మిషన్ భగీరథతో పాటు ఇతర తాగునీటి సరఫరా వ్యవస్థల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులతో తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల పరిధిలో రోజువారీ నీటి అవసరాలు, సరఫరా పరిస్థితులు, నీటి పొదుపు కోసం చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వార్డుల వారీగా పనిచేస్తున్న బోర్లు, వినియోగంలో లేని బోర్లను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని కొత్తపల్లిఎలగందుల, బొమ్మకల్, విద్యారణ్యపురి, అలుగునూరు, చింతకుంట ప్రాంతాలతో పాటు ఇటీవల విలీనమైన గ్రామాల్లో తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి మున్సిపాలిటీలు, గంగాధర, గన్నేరువరం మండలాల్లో నీటి అవసరాలు, వినియోగం, సరఫరా పరిస్థితులను సమీక్షించారు. ఎల్‌ఎండీ రిజర్వాయర్‌లో నీటి నిల్వలను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, డెడ్ స్టోరేజ్ పరిస్థితి ఏర్పడకముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గన్నేరువరం మండలంలోని హనుమాజిపల్లిజంగంపల్లి ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే గంగాధర మండలంలోని నారాయణపూర్ చెరువు నీటిని గంగాధర, చొప్పదండి మండలాల తాగునీటి అవసరాలకు



వినియోగించే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ఓవర్‌హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, పైపులైన్ లీకేజీలు, నిర్వహణ లోపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి నీటి వృథాను అరికట్టాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈలు రామ్‌కుమార్, సందీప్‌కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్‌రావు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లపై హెచ్చరికలు లేక ప్రమాదాల ముప్పు

కేశవపట్నంతాడికల్ ప్రాంతాల్లో వాహనదారుల ఆందోళన

**శంకరపట్నం, జూలై 24 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**



శంకరపట్నం మండలంలోని జాతీయ రహదారి563పై కేశవపట్నం, తాడికల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల వద్ద హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ మార్కింగ్ లేకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో స్పీడ్ బ్రేకర్లు స్పష్టంగా కనిపించక పోవడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం రాత్రి కేశవపట్నంలోని స్పీడ్ బ్రేకర్ కనిపించక పోవడంతో బైక్‌పై వెళ్తున్న సంపత్ అదుపుతప్పి కిందపడగా గాయాలపాలయ్యాడు. స్థానికులు వెంటనే అతడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ జాతీయ రహదారిపై రోజూ వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో, స్పీడ్ బ్రేకర్ల వద్ద రిఫ్లెక్టివ్ పెయింటింగ్, క్యాట్‌ఐస్, ఫ్లోరోసెంట్ హెచ్చరిక బోర్డులు, రాత్రివేళల్లో స్పష్టంగా కనిపించే సూచికలను అత్యవసరంగా ఏర్పాటు చేయాలని వాహనదారులు, స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రమాదాలు జరిగాక చర్యలు తీసుకోవడం కంటే ముందస్తు జాగ్రత్తలు చేపట్టి ప్రాణనష్టం జరగకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

# 15 ఏళ్ల ప్రమాదానికి తెర.. ట్రాన్స్‌ఫార్మర్‌పై చెట్ల కొమ్మల తొలగింపు

అంబేద్కర్ నగర్‌లో ట్రాన్స్‌కో సిబ్బంది ప్రత్యేక చర్యలు

**శంకరపట్నం, జూలై 24 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

శంకరపట్నం మండలం అంబేద్కర్ నగర్‌లో పాఠశాల సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, మెయిన్ విద్యుత్ లైన్లపై ప్రమాదకరంగా విస్తరించిన చెట్ల కొమ్మలను ట్రాన్స్‌కో సిబ్బంది గురువారం తొలగించారు. ఏళ్లుగా ప్రమాదకర పరిస్థితులు నెలకొనడంతో గ్రామస్థులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సర్పంచ్ ప్రేమలత చొరవతో సమస్యకు పరిష్కారం లభించింది. లైన్‌మన్ రవీందర్ రెడ్డి, హెల్పర్ అశోక్‌తో పాటు ట్రాన్స్‌కో సిబ్బంది సుమారు ఐదు గంటలపాటు శ్రమించి చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించారు. దీంతో విద్యుత్ అంతరాయాలు, షార్ట్‌సర్క్యూట్, ప్రమాదాల ముప్పు గణనీయంగా తగ్గిందని స్థానికులు తెలిపారు. దాదాపు 15 ఏళ్లుగా ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు పెరిగి పాఠశాలకు వచ్చే విద్యార్థులు, గ్రామస్థులు భయాందోళనకు గురవుతుండేవారని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రమాదకర పరిస్థితిని తొలగించడంతో గ్రామస్థులు ట్రాన్స్‌కో సిబ్బందికి, సర్పంచ్ ప్రేమలతకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై విద్యుత్ లైన్ల నిర్వహణను క్రమం తప్పకుండా చేపట్టి ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని స్థానికులు అధికారులను కోరారు.



# జనం మెచ్చిన నేత కేటీఆర్ మమతలో ఘనంగా జన్మదిన వేడుకలు

పువ్వాడ ఆధ్వర్యంలో కేక్ కటింగ్..

అభిమానుల రక్తదానం

విజనరీ లీడర్‌కు శుభాకాంక్షల వెల్లువ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 24**

తెలంగాణను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో ప్రపంచపటంలో నిలిపి, నవతరం ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన విజనరీ లీడర్, బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మమత హాస్పిటల్ ఆవరణలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహిం చారు. నాయకులు, అభిమానుల నడుమ సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి తమ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి పథంలో పరుగులు తీర్పించిన యువ నాయకుడు కేటీఆర్ ఐటీ, పరిశ్రమల రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టి, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నవతరం రాజకీయాలకు కేటీఆర్ ఒక దిక్సూచిలా నిలిచారని కొనియాడారు. పట్టుదల, భవిష్యత్ ప్రణాళిక, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న నాయకుడు కేటీఆర్ అన్నారు. ఆయన మరెన్నో ఏళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి రాష్ట్రాన్ని మరింత పురోగతి వైపు నడిపించాలి అని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ, దేవభక్తుని కిషోర్ బాబు, గొల్లపూడి రాంప్రసాద్, కూరాకుల వలరాజు, నాగండ్ల కోటి, పగడాల నాగరాజు, బి రెడ్డి నాగచంద్రారెడ్డి, బిక్కసాని ప్రశాంత లక్ష్మి, షేక్ మక్బూల్, కర్నాటి కృష్ణ, షేక్ షకీనా, వాంకుడోత్ సురేష్, కందాల వీరేంద్ర, ఉస్మాన్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, వెంకట్, తమ్మి రమేష్, పరిమళ ప్రవీణ్, షేక్ యూసుఫ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయం చేశారు.





# టోల్‌గేట్ నిర్మాణంలో బాల కార్మికుడు గుర్తింపు

డీబీఎల్ సంస్థ ప్రతినిధిపై కేసు నమోదు

**శంకరపట్నం, జూలై 24 ( నేషనలిస్ట్ వాయిస్ )**





కరీంనగర్‌హుజురాబాద్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చక్రధర్ రెడ్డి సిబ్బందితో కలిసి గురువారం తనిఖీలకు వెళ్తుండగా, శంకరపట్నం మండలం కొత్తగట్టు జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న నూతన టోల్‌గేట్ వద్ద ఓ బాలుడు పనులు చేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి వెళ్లి విచారించగా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మిర్జాపూర్ జిల్లాకు చెందిన బాలుడిని తస్వార్ అనే వ్యక్తి పనిలో చేర్చినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. దీంతో బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చక్రధర్ రెడ్డి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా ఎస్సై శేఖర్ డీబీఎల్ (ఐదీూ) సంస్థ బాధ్యులు, బాలుడిని పనిలో చేర్చిన తస్వార్‌పై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాల కార్మికులను పనుల్లో నియమించడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని లేబర్ శాఖ అధికారులు హెచ్చరించారు. నిర్మాణ సంస్థలు కార్మికుల వయస్సు, ధ్రువపత్రాలను తప్పనిసరిగా పరిశీలించి చట్ట నిబంధనలు పాటించాలని సూచించారు.

# సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో డీసీపీ వార్షిక తనిఖీ!

- ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి - నాణ్యమైన దర్యాప్తు తో

ప్రజల విశ్వాసం పెంచాలి - డీసీపీ బి రామ్‌రెడ్డి

**సుల్తానాబాద్, జూలై 24నేషనలిస్ట్ వాయిస్**





రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి శుక్రవారం వార్షిక తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, అనంతరం సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ ట్రయల్ కేసుల వివరాలను పరిశీలించారు. గ్రేవ్ కేసులు, ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచుగా తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సీఐ కి ఆదేశించారు. సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెల తాజా సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడిని గౌరవం తో స్వాగతించి, వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించే విధంగా సిబ్బంది వ్యవహరించాలని డీసీపీ తెలిపారు. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, క్రమశిక్షణ, పారదర్శకతతో సేవలు అందించడం ద్వారా పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, ఇతర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే సీసీ కెమెరాల ప్రాధాన్యతను గ్రామాల్లో వివరించి ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. అనంతరం డీసీపీ బి. రామ్‌రెడ్డి పోలీస్ అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావు, సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు..

# అక్క పెల్లిగూడలో ఘనంగా బంగారు పోచమ్మ బోనాలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 24జూలై( నేషనలిస్ట్ వాయిస్ )**

మంచిర్యాల జిల్లా పరిధిలో గల జన్నారం మండలంలోని అక్క పెల్లిగూడా గ్రామంలో గురువారంబంగారు పోచమ్మకు గ్రామస్తులు బోనాలు సమర్పించారు. ఆషాఢ మాసంలో బంగారు పోచమ్మకు బోనం సమర్పించడం ఆనవాయితీ. అందులో భాగంగా గురువారం గ్రామస్తులు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొనకల్ మొదటి వార్డ్ సభ్యురాలు ముదురకోళ్ల హారిక రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బినవేని రాజన్న యాదవ్, గ్రామ పెద్దలు గాజుల లింగన్న గౌడ్, బామండల్ల పెల్లి శ్రీనివాస్, గొట్ల ఓదన్న,శ్రీపాద వేణు, చింతల సతీష్, ముదురుకొల్ల బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**సుల్తానాబాద్ జులై-24 నేషనలిస్ట్ వాయిస్**

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని యువ నాయకులు మద్ది సాయికిషోర్ గౌడ్ పేర్కొన్నారు.సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యుడు న్యాతరి సంపత్ ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకున్న మద్ది సాయికిషోర్ గౌడ్, కల్వల ప్రభాకర్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మనోధైర్యాన్ని కల్పించారు.కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణ సహాయంగా మద్ది సాయికిషోర్ గౌడ్ మూడు వేల రూపాయలు కల్వల ప్రభాకర్ రెండు వేల రూపాయలు చొప్పున మొత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో ఏ నిరుపేద కుటుంబానికి ఆపద వచ్చినా తమ వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాతరి లచ్చయ్య, రమేష్, నరేష్, అనిల్, రామకృష్ణ, అజయ్, రంజిత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు..



# సేవా దృక్పథంతో కేటీఆర్ జన్మదిన వేడుకలు

## - కరీంనగర్ జిల్లాలో నిరాడంబరంగా కార్యక్రమాలు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లాలో గులాబీ శ్రేణులు అత్యంత నిరాడంబరంగా, సేవా కార్యక్రమాల మధ్య నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ఎలాంటి ఆడంబరాలకు పోవద్దని, కేవలం ప్రజా సేవకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు నాయ కులు జిల్లా వ్యాప్తంగా విభిన్న కార్యక్రమాలు చేపట్టారు. విభిన్న ప్రాంతాల్లో చేపట్టిన సేవా కార్యక్రమాలు: రేగుర్తి బధిరుల ఆశ్రమ పాఠశాలలో: బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో రేగుర్తిలోని బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఒక సంవత్సరానికి సరిపడా నోటు పుస్తకాలు, పెన్నులు మరియు స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, తెలంగాణ ప్రజలకు తన సేవలను ఎల్లవేళలా అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

**వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అల్పాహార వితరణ:**

మార్కెట్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూరగాయల వ్యాపారులు, బాటసారులకు అల్పఆహార వితరణ చేపట్టారు. రానున్న రోజుల్లో కేటీఆర్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు.

**మదర్సా విద్యార్థులకు స్టేషనరీ అందజేత:**

32వ డివిజన్ హుస్సేనీపురాలోని మదర్సాలో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేటర్ షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**అంగన్వాడీ కేంద్రంలో పలకల పంపిణీ:**

33వ డివిజన్ కార్పొరేటర్ జమ్ము



ఆధ్వర్యంలో డివిజన్‌లోని అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు పలకలు, బలపాలు, కంపాస్ బాక్సులు మరియు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమాలలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు, మాజీ మేయర్ సర్ధార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు యూసుఫ్, జమ్ము, కాల్వ మల్లేశం, గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, ఐలెందేర్ యాదవ్, గందె మహేష్, రాజ శేఖర్ సదానంద చారి, అనూప్ కుమార్,మాజీ జడ్పీ కో అప్షన్ సభ్యులు జమీలుద్దీన్, మీర్ సౌకత్ అలీ, నాయకులు సుంకిశాల సంపత్ రావు, ప్రశాంత్ రెడ్డి, గంగాధర చందు, వాజీద్ హుసేన్, తొంటి రాజేందర్, కాటం సురేష్, రాచకొండ నరేష్, చేతి చంద్ర శేఖర్, ఏడబోయిన శ్రీనివాస్ రెడ్డి, సత్తినేని శ్రీనివాస్, కర్ర సూర్య శేఖర్, రవి వర్మ, పటేల్ సుధీర్ రెడ్డి, మాజీ హజ్ కమిటీ మెంబర్ ఇర్ఫాన్ హుల్ హాక్, నరాదాసు వసంత రావు, నరేష్, మిడిదొడ్డి నవీన్, నాయిమ్, డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కేడీసీసీ బ్యాంకు మేనేజర్ శశిధర్ రావు బదిలీ

**సుల్తానాబాద్, జూలై-24 నేషనలిస్ట్ వాయిస్**







సుల్తానాబాద్ కేడీసీసీ బ్యాంకు శాఖ మేనేజర్ శశిధర్ రావు కోరుట్ల కు బదిలీ కావడంతో గురువారం బ్యాంకు సెల్లార్‌లో ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘాల ప్రతినిధులు, బ్యాంకు అధికారులు, ప్రజా ప్రతినిధులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, శశిధర్ రావు తన సేవా కాలంలో రైతులకు అందుబాటులో ఉంటూ బ్యాంకు అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేయడం, సహకార బ్యాంకు సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కోరుట్లలోనూ ఆయన సేవలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.శశిధర్ రావు మాట్లాడుతూ, సుల్తానాబాద్‌లో పనిచేసిన కాలం తనకు ఎంతో మధురమైన అనుభూతిని మిగిల్చిందన్నారు. రైతులు తీసుకున్న పంట రుణాలను గడువులోపు చెల్లిస్తే ప్రభుత్వం కల్పిస్తున్న మూడు శాతం వడ్డీ రాయితీ ప్రయోజనాన్ని పొందవచ్చని సూచించారు రైతులు సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. తనకు సహకరించిన బ్యాంకు సిబ్బంది, సహకార సంఘాల ప్రతినిధులు, రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ మోహన్ రావు, కౌన్సిలర్ టీకే ప్రభాకర్, సుల్తానాబాద్ సీఈవో బూరుగు సంతోష్, చిన్నకల్వల సీఈవో వల్లకొండ రమేష్, సుద్దాల సీఈవో సతీష్, గర్రెపల్లి సీఈవో నబీద్దిన్, కనుకుల సీఈవో దేవేందర్, మియాపూర్ మాజీ ఎంపీటీసీ ఫకీర్ యాదవ్, బ్యాంకు సిబ్బంది, సహకార సంఘాల సిబ్బంది, ఆరేపల్లి రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# ఆయిల్ ఫామ్ సాగును మరింతగా పెంచాలి

**ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులకు వివరించాలి.**

**లాభాలు అందుకున్న రైతులతో తరగతులు చెప్పించాలి.**

**తోటల సందర్శనకు తీసుకెళ్లాలి కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

దీర్ఘకాలంగా లాభాలు అందించే ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆయా శాఖల అధికారులతో ఆయిల్ ఫాం సాగు పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు.జిల్లాలో ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం, నిర్దేశించుకున్న లక్ష్యం తెలుసుకున్నారు.రైతువేదికల ద్వారా, గ్రామపంచాయతీల ద్వారా ఆయిల్ ఫామ్ సాగుతో కలిగే లాభాలు, ప్రభుత్వ రాయితీలను రైతులకు వివరించాలని సూచించారు. మండలాల వారీగా, గ్రామాల వారీగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న, సాగుకు ఆసక్తి ఉన్న రైతుల వివరాలు తయారు చేయాలని ఆదేశించారు. ఎల్ నినో – వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని.. సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైతే జిల్లాలోనే ఆయిల్ ఫామ్ నర్సరీకి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ లాభాలు పొందుతున్న రైతుల తోటల వద్దకు సాగుకు ఆసక్తి ఉన్న వారిని తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఏఈవోలకు 25 ఎకరాల చొప్పున టార్గెట్ నిర్దేశించి చేరుకునేలా పర్యవేక్షించాలన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి జిల్లాకు మరిన్ని మొక్కలు తెప్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో గత నాలుగేళ్లలో 2640 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించామని..ఈ ఏడాది వెయ్యి ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఇప్పటి వరకు 767 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశామని .. అందులో 474 ఎకరాలకు సంబంధించిన రైతులు.. 90 శాతం సబ్సిడీ పోను ఒక్కో మొక్కకు 20 చెల్లించారని అధికారులు.. కలెక్టర్ కు విన్నవించారు. ఇప్పటివరకు 180 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించామని.. మరో 170 ఎకరాల్లో త్వరలోనే మొక్కలు నాటించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.ఆయిల్ ఫామ్ మొక్కలకు నీటిని అందించేందుకు ఎస్సీ ఎస్టీ రైతులకు 90 శాతం, సన్న కారు రైతులకు 80 శాతం, సాధారణ రైతులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి పోలీసుల పనితీరు శభాష్ - సునిత రెడ్డి, ఐపీఎస్

**- 65 లక్షల విలువైన 236 పోయిన, చోరీ మొబైల్స్ రికవరీ బాధితుల ముఖాల్లో చిరునవ్వులు**

**- జిల్లాలో ఇప్పటివరకు 500 మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగించిన వనపర్తి పోలీసులు.లి**

**- బాధితుల కృతజ్ఞతల మధ్య మొబైల్ ఫోన్ రికవరీ మేళా.లి**

**- మొబైల్ ఫోన్ పోయిందా. సీఈఐఆర్ లో ఫిర్యాదు చేయాలి.లి**

**- పోగొట్టుకున్న మొబైల్స్ తిరిగి పొంది సంతోషం వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు.**

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ప్రజల కష్టార్జిత ఆస్తిని తిరిగి వారికి చేర్చడం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత కూడా. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తూ సీఈఐఆర్ వ్యవస్థ ద్వారా పోయిన, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందించడం వనపర్తి జిల్లా పోలీసుల సేవాభావానికి నిదర్శనమని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు. ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని సందర్భంలో మన కు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించ బడటం జరుగుతుంది. తిరిగి వాటిని సంపాదించాలంటే, ఈ సందర్భంలో బాధితులు వెంటనే https://www.ceir.gov.in అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్టేషన్లో సంప్రదించాలని ఎస్పీ తెలియజేశారు. శుక్రవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో మొబైల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుకుని వివిధ రూపాల్లో పోగొట్టుకున్న, దొంగలించబడిన, మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., ప్రత్యేక చొరవతో వనపర్తి సిసిఎస్ సీఐ, పవార్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలోని కొత్తకోట, వనపర్తి, ఆత్మకూరు, 3సర్కిళ్ళ నుంచి 10మంది అధికారుల సిబ్బందితో కలిసి 3 ప్రత్యేక రికవరీ బృందాలను ఏర్పాటు చేసి నెల రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాలో మొబైల్ ఫోన్లను రికవరీ చేసి పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 236 మొబైల్ ఫోన్లు (దాదాపు 65 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేశారు, అట్టి మొబైల్ ఫోన్లు, తెలంగాణ -196 (ఫోన్లు), ఆంధ్రప్రదేశ్ -15, కర్ణాటక- 08 , కేరళ-02 , మధ్యప్రదేశ్-06, మహారాష్ట్ర 09 , రాష్ట్రాల నుండి ఈ మొబైల్స్ ను రికవరీ చేశారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 500 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని ఎస్పీ హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఫిర్యాదుకు ఎలాంటి మీసేవ సెంటర్లలో చలాన్లు కట్టవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా



అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతున్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్పీ వివరించారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారు. పోలీసు ప్రజల ఆస్తుల రక్షణలో అనుక్షణం ప్రజల పక్షాన పని చేస్తుంది, తప్పుడు ప్రవర్తన కలిగిన వ్యక్తులకు, నేరాలకు పాల్పడే వారికి ఫ్రెండ్లీ పోలీస్ ఉండదు, సామాన్యుల పట్ల మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్ అన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే జజు×= పోర్టల్ ( https://www.ceir.gov.in ) నందు నమోదుచేసి , సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇచ్చి మొబైల్ ను బ్లాక్ చేయించాలన్నారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పోలీసుశాఖ కృత నిచ్చయంతో పనిచేసి ఈరోజు పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించడం జరిగినది ఎస్పీ అన్నారు. పోలీసుశాఖకు ధన్యవాదాలు తెలిపిన మొబైల్స్ పొందిన బాధితులు.. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చోరీ మొబైల్స్ రికవరీలో ప్రతిభ చూపిన సీసీఎస్, పోలీసు మరియు ప్రత్యేక పోలీసు బృందాలు సిసిఎస్ సీఐ, పవార్ అశోక్ కుమార్, ఎస్సై, రామరాజు, ఏఎస్సై, తిరుపతిరెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు: ఎన్.రాజగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, బాలయ్య, రాఘవేందర్, కానిస్టేబుళ్లు: బెద్దడి స్వామి, మురళి కృష్ణ, సమరసింహారెడ్డి, మురళి, సత్యనారాయణ, భూపాల్ లను ఎస్పీ గారు క్యాష్ రివార్డ్ అందజేసి ప్రత్యేకంగా అబినధించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ నాయక్, సిసిఎస్ సీఐ, పవార్ అశోక్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, సుగంధర రత్నం, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, వనపర్తి సిసిఎస్ ఏఎస్సై, తిరుపతి రెడ్డి, ప్రత్యేక బృందం పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై బీజేవైఎం సమరభేరి...!

**కరీంనగర్‌లో 'ఫీజుల బకాయి-బిజెపి లడాయి'**

**పోస్టర్ ఆవిష్కరణను ఆవిష్కరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'ఫీజుల బకాయి–బిజెపి లడాయి' కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం మరియు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం రోజున నగరంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు.ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగా డి కృష్ణారెడ్డి పోస్టర్‌ను ఆవిష్కరించి, విద్యార్థుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు దాదాపు రూ. 15,000 కోట్లు విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆయన మండిపడ్డారు.నిధుల విడుదల నిలిచిపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాట మాడుతోందన్నారు. కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, కరీంనగర్ జిల్లాలో కూడా లక్షలాది మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్పులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతూ సతమతమవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతుందని ఘాటుగా విమర్శించారు.విద్యార్థుల అగమ్య గోచరంగా మారుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమ




కుట్టినట్లైనా లేదని, రేవంత్ రెడ్డి పభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి, విద్యార్థులకు న్యాయం జరగాలనే సంకల్పంతో బీజేవైఎం ఆధ్వర్యం లో ఫీజుల బకాయి . బిజెపి లడాయి పేరిట ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని ఆయన హెచ్చరించారు. ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ల బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని నిద్ర పోనిచ్చేది లేదని , బీజేవైఎం ఆధ్వర్యంలో నిరంతర ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేవైయం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి,గుజ్జ శ్రీనివాస్,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు నిర్మలా రెడ్డి,సునిత,యువ మోర్చా నాయకులు శశిధర్ రెడ్డి,జిల్లా నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీట్, సీబీఎస్ఈ పరీక్షల్లో అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి

**విద్యార్థులపై పోలీసు చర్యను ఖండిస్తూ దేశా వ్యాప్తంగా విద్యా సంస్థల బంధు విజయవంతం.**

**విద్యార్థుల సమస్యలకు లాఠీచార్జ్ సమాధానం కాదు.**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.**

**తొర్రూర్ జులై 24(నేషనలిస్ట్ వాయిస్)**

ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు బందు మహేందర్ ,ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి యం డి అమీర్ ,పి డి ఎస్ యు జిల్లా నాయకులు స్టాలిన్,లుకలిసి ,సంయుక్తంగా మాట్లాడుతూ ,ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసుల చర్యను ఖండిస్తూ దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ సందర్భంగాతొర్రూర్,డివిజన్ కేంద్రంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరిగింది.అనంతరం తొర్రూర్ బస్టాండ్ దగ్గర హైవే రోడ్డుపై ధర్నా నిర్వహించారు,ఈసందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు బందు మహేందర్ ,ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి యం డి అమీర్ పి డి ఎస్ యు జిల్లా నాయకులు స్టాలిన్ నీట్, సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో అవకతవకలు, పేపర్ లీకేజీలపై బాధ్యత వహించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనలకు వారుమద్దతు, తెలిపారు.ఢిల్లీలో నిరసన వ్యక్తం, చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, బాష్ప వాయువు ప్రయోగించడం, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఘటనల్లో గాయపడిన విద్యార్థులు, నిరసనకారులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో తమ సమస్యల పరిష్కారంకోసం, శాంతి యుతంగా నిరసన తెలియజేయడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు అని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను చర్చలద్వారా, పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసు బల ప్రయోగానికి పాల్పడటం బాధాకరమని విమర్శించారు. యువత భవిష్యత్తును నిర్ణయించే పరీక్షల నిర్వహణలో




పారదర్శకత, జవాబు దారీతనం కోరడం నేరం కాదని స్పష్టం చేశారు.ఢిల్లీలో జరిగిన ఘటనలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని, అనవసరంగా లేదా మితిమీరిన, బలప్రయోగానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదుపులోకి తీసుకున్న విద్యార్థులు, నిరసనకారుల హక్కులకు భంగం కలగకుండా, చూడాలని కోరారు. విద్యార్థుల ప్రశ్నలకు లాఠీచార్జ్ సమాధానం కాదని, ప్రభుత్వం మౌనం వీడి వారి సందేహాలకు సమాధానం చెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థి ప్రతినిధులతో తక్షణమే చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పేరబోయిన కిరణ్ కుమార్, విక్రమ్, నవీను, పవన్ కుమార్, వినయ్,సురేందర్, రాజేష్ ఇతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ - హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట జూలై 24**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని దాత జీ.స్వప్న అసిస్టెంట్ డివిజనర్ ఇంజనీర్ విద్యుత్ శాఖ వారి సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఒక్కొక్క విద్యార్థికి 7 నోటు పుస్తకాలను 31 విద్యార్థులకు మూడే రవి నాయక్,ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా రవి నాయక్, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని నేడు ప్రతి పరీక్షలలో వారు సత్తా చూపించాలని గుర్తు చేశారు. దాత జి సప్న అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విద్యుత్ శాఖ సహకారంతో ట్రస్ట్ అధ్యక్షులు మూడు రవి నాయక్ మాట్లాడుతూ సేవ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు రవి నాయక్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మనిషి రెడ్డి ఉపాధ్యాయులు రవి, ఆసిఫ్, వెంకటేశం ,శిల్ప, విజయశ్రీ, జయశ్రీ, గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు, ఉప సర్పంచ్ మల్లేశం, సెక్రటరీ నాంపల్లి, వార్డు సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు






## చింత గూడ లో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 24జూలై (నేషనలిస్ట్ వాయిస్ )**



మంచిర్యాల జిల్లా పరిధిలోగల జన్నారం మండలంలోని చింతాగూడ గ్రామంలో గురువారం అంగరంగ వైభవంగా బోనాల జాతర నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక సర్పంచ్ సిత్తారి సుమలత వినయ్ గ్రామ ప్రజలతో కలిసి బోనాలు నెత్తిన పెట్టి డప్పు చప్పులతో పోచమ్మ దేవాలయానికి వెళ్లి ముక్కులు చెల్లించుకున్నారు . ప్రతి సంవత్సరం ఆషాడ మాసం ప్రారంభంలో జరిగే ఈ బోనాల జాతర కు గ్రామ ప్రజలంతా మూకుమ్మడిగా మేకలు, గొర్రెపోతులు, కోడిపుంజులను ఆ దేవతకు బలి ఇచ్చి పాడిపంటలతో గ్రామమంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పశువులు క్షేమంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.

## ఎమ్మెల్యేవెడ్మా బొజ్జు పటేల్ నిరంతర పర్యవేక్షణలో SIR ప్రక్రియ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 24జూలై (నేషనలిస్ట్ వాయిస్ )**



నిర్మల్ జిల్లా పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ (సర్ ) కార్యక్రమాల పురోగతిని రోజువారీగా సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యేబొజ్జు పటేల్. అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అందుతున్న డే-టు-డే నివేదికలను నిశితంగా పరిశీలిస్తూ, పార్టీ నాయకులు, బి ఎల్ ఎ లు, సూపర్వైజర్లతో నిరంతరం సమన్వయం చేస్తూ సర్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించే దిశగా అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను అందిస్తున్నారు. పారదర్శకమైన ఓటరు నమోదు ప్రక్రియ, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

## ఇండ్ల పైనుండి 11 కెవి విద్యుత్ వైర్లు తొలగించాలని ప్రజల ఆవేదన

### మృత్యుపాశాలుగా 11 కేవీ విద్యుత్ తీగలు!

**పెన్‌పహాడ్, జూలై 24 నేషనలిస్ట్ వాయిస్:**



మండల కేంద్రంలో ఇండ్ల పైనుండి 11 కేవీ విద్యుత్ వైర్లు తొలగించాలని విద్యుత్ అధికారులను మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు. అసలు వివరాలలోకి వెళితే హైటెన్షన్ విద్యుత్ తీగలు స్థానిక ప్రజల ప్రాణాలకు గుదిబండగా మారాయి. నివాస గృహాల మీదుగా వెళ్తున్న 11 కేవీ (ఖం) భారీ విద్యుత్ లైన్లు అత్యంత ప్రమాదకరంగా, చేతికందే ఎత్తులో వేలాడుతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనల మధ్య కాలం వెళ్లదీస్తున్నారు. ఎప్పుడు ఏ తీగ తెగి నెత్తిన పడుతుందో, ఏ క్షణంలో ఏ ముప్పు ముంచుకొస్తుందోనని ఇళ్లలో ఉండటానికే జనం వణికిపోతున్నారు.ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల వీస్తున్న ఈదురుగాలులకు ఈ హైటెన్షన్ తీగలు ఒకదానికొకటి తాకుతూ నిప్పుకణాలను విరజిమ్ముతున్నాయి. ఏ క్షణమైనా ఇవి తెగిపడి భారీ ప్రాణనష్టం సంభవించే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షం పడితే ఇళ్ల గోడలు సైతం ఎక్కడ షాక్ కొడతాయోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.షేక్ బిక్కం సబ్ ఈ విషయమై స్థానిక నివాసి శుక్రవారం తన ఆవేదనను వ్యక్తపరిచారు. తమ ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలు చాలా కిందికి వేలాడుతున్నాయని, నిత్యం మృత్యువుతో పోరాటం చేస్తున్నట్లు ఉందని కన్నీటిపర్యంతమయ్యారు. “మా ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని జీవిస్తున్నాం. చిన్న పిల్లలు ఉన్న ఇళ్లలో ఈ పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. ప్రమాదం జరిగి ప్రాణాలు పోయాక అధికారులు వస్తారా?“ అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. ఈ ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు దర్శనమివ్వడం అధికారుల అద్దం పడుతోంది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పెన్‌పహాడ్ మండల కేంద్రంలో కిందికి వేలాడుతున్న 11 కేవీ లైన్లను సరిచేయాలని, లేదా వాటిని నివాస ప్రాంతాల నుండి దూరంగా మార్చాలని స్థానికులు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగి ప్రాణనష్టం సంభవిస్తే దానికి విద్యుత్ శాఖే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా విద్యాసంస్థల బంద్

**గంపలగూడెం నేషనలిస్ట్ వాయిస్**

లాఠీ తూటాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని సిపిఎం పార్టీకి చెందిన ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘ అధ్యక్షులు మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కెవిపిఎస్ అధ్యక్షులు మల్లవరపు కుటుంబరావు లు అన్నారు. నీట్ పేపర్ లీకేజ్ పైన , విద్యా వ్యవస్థలో సమగ్రమైన మార్పు కోసం ఢిల్లీలో గళమెత్తి ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీచార్జి జరిపిన సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజా సంఘాల పిలుపుమేరకు శుక్రవారం నాడు గంపలగూడెం మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరిగింది అని మండల సిఐటియు కన్వీనర్ జె వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు మీసాల గోపి, ఎన్ జనార్ధనా చారి, నాళ్ల చిన్న సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమంలా ప్రత్యామ్నాయ పంటల సాగును చేపట్టాలి

**ఆగస్టు 25లోపు విద్యార్థులకు రెండు జతల యూనిఫాంల పంపిణీ పూర్తి చేయాలి**

**ఎల్ నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి**

**సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు..**

**కరీంనగర్, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 24:**

ఎల్ నినో ప్రభావంతో ఏర్పడుతున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమంలా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. అదే సమయంలో ప్రభుత్వ యాజమాన్యంలోని పాఠశాలలు, గురుకులాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఆగస్టు 25లోపు రెండు జతల ఏకరూప దుస్తులు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ, ఎల్ నినో ప్రభావం, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.కరీంనగర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సీపీఓ రామ్ దత్తా రెడ్డి, డీఆర్డీఓ గీత, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మెప్మా పీడీ స్వరూపారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ తో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు నిర్ణీత గడువులోగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల కొలతలు సేకరించడం, మాస్టర్ టైలర్లను అందుబాటులో ఉంచడం, స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా యూనిఫాంల కుట్టింపును వేగవంతం చేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో వరి సాగుకు బదులుగా కందులు, పెసర్లు, ఇతర ఆరుతడి పంటలు, కూరగాయల సాగుపై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి పంటల మార్పిడిపై అవగాహన పెంచాలని తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధులపై వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. యూనిఫాంల పంపిణీని నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు, ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



## కోర్టు భవనాల నిర్మాణం త్వరలో పూర్తి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల, జూలై 24: నేషనలిస్ట్ వాయిస్**

కోరుట్ల పట్టణంలో రూ. 23 కోట్ల 65 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కోర్టు భవనాల సముదాయం 2నెలల్లో పూర్తి అవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో నిర్మిస్తున్న నూతన కోర్టు భవనాన్ని స్థానిక కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం విలేకరులతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణానికి న్యాయస్థానం రావడం జరిగిందని కానీ సొంత భవనం లేక న్యాయవాదులకు, సిబ్బంది, కక్షిదారులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి కి నూతన కోర్టు భవన నిర్మాణాలు అన్ని హంగులతో నిర్మించేలా నిధులు మంజూరు చేయాలని కోరగా రూ. 23 కోట్ల 65 లక్షలు 2024లో మంజూరు చేశారని అదే సంవత్సరం ఆగస్టులో టెండర్లు పూరై నిర్మాణం ప్రారంభమైందన్నారు. వచ్చే ఆగస్టు మాసం చివరి వరకు కోర్టు భవన నిర్మాణశీ పూర్త అవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొంతం రాజం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుప్పాల ప్రభాకర్, స్థానిక న్యాయవాదులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వర్షం కోసం రైతుల ఎదురుచూపులు

**పెన్ పహాడ్ జూలై 24 నేషనలిస్ట్ వాయిస్:**





వాన కోసం రైతుల కళ్లన్నీ ఆకాశం వైపే ఉన్నాయి. సకాలంలో వర్షాలు కురవక పోవడంతో బీడు భూములుగా దర్శనమి స్తున్నాయి పోసిన నార్లు ఎండిపోతున్నాయి. విత్తనాలు సిద్ధంగా ఉంచుకున్న రైతులు వర్షం కోసం ఆందోళనగా ఎదురు చూస్తున్నారు. వర్షాభావం కారణంగా సాగు పనులు ఆలస్యమవుతున్నాయి. ఇప్పటికే ఖర్చులు పెరగడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్వరలో మంచి వర్షాలు కురిసి సాగు ప్రారంభ మవుతుందని రైతులు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం కూడా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. సకాలంలో వర్షాలు కురిస్తేనే పంటలు బాగుండి, రైతుల ముఖాల్లో చిరునవ్వులు తిరిగి కనిపిస్తాయని స్థానికులు అంటున్నారు. వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయడం లేదని ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అయోమయానికి గురి అవుతున్నారని ఇప్పటికైనా భగవంతుడు కరుణించి వర్షాలు కురిస్తే సాఫీగా జరుగుతాయని మండలంలోని

# భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎంపీడీవో ఏ. జానయ్య

**పెన్ పహాడ్ , జూలై 24 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి ):**

మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం బోర్వెల్ రీఛార్జ్ గుంత నిర్మాణానికి ఎంపీడీవో ఏ. జానయ్య , సర్పంచ్ కిరణ్ కుమార్ ఘనంగా శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో జానయ్య మాట్లాడుతూ.. వర్షపు నీటిని వృథా చేయకుండా భూగర్భంలోకి పంపించడం ద్వారానే భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించగలమని పేర్కొన్నారు. బోర్వెల్ రీఛార్జ్ గుంతలు భూగర్భ జలమట్టాన్ని పెంచడానికి ఎంతగానో దోహదపడతాయని, ప్రతి ప్రభుత్వ సంస్థలోనూ, ఇళ్లలోనూ వీటిని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల ఆవరణలో దీనిని ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు చిన్నతనం నుంచే నీటి సంరక్షణపై అవగాహన కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఒగ్గు కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ ఖమ్మంపాటి మహేష్, ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శి షేక్ అఖిల్, ఈసీ మహేష్, టీఏ ఏకస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయి జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్, నల్ల శ్రీనివాసులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల, జూలై 24:నేషనలిస్ట్ వాయిస్**

సర్ కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు ఆషామాషీ గా తీసుకోవద్దని నిర్లక్ష్యంగా ఉండవద్దని పకడ్బందీగా పని చేసి నియోజకవర్గంలో అర్హులైన ఏ ఒక్కరి ఓటు గల్లంతు కాకుండా చూడాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచించారు. కోరుట్ల మున్సిపల్ అనుబంధ గ్రామమైన ఎకీన్ పూర్ 23వార్డు ఏసికొని గుట్ట, ఇదే మండలం ఐలాపూర్ గ్రామం ల్లో ఎస్ఐఆర్ కార్యక్రమాలు స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఐలాపూర్ లో వంద శాతం ఫలితాలు సాధించిన ముగ్గురు బిఎల్ఓ లను జువాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి,ఐలాపూర్ గ్రామ సర్పంచ్ రామకృష్ణ, ఎకీన్ పూర్ గ్రామంలో వార్డ్ సభ్యురాలు మేడిపల్లి శిరీష, శేఖర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొంతం రాజం, అందె మారుతి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బండ్ల సరోజన, డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా, కాంగ్రెస్ పార్టీ యువజన, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగిరెడ్డిపాలెం లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**పెన్ పహాడ్ , జులై 24 నేషనలిస్ట్ వాయిస్:**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను సింగిరెడ్డిపాలెం బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దురాజుపల్లి పరిధిలోని రాంకోటి తండాలో ఉన్న చిన్నపిల్లల అనాథ ఆశ్రమంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా ఆశ్రయములోని చిన్నారులతో కలిసి నాయకులు కేక్ కట్ చేయించారు. అనంతరం అక్కడి పిల్లలందరికీ స్వీట్లు, అరటి పండ్లను పంపిణీ చేశారు. కేటీఆర్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. అనాథ చిన్నారుల మధ్య ఇలా జన్మదిన వేడుకలు జరిపి, వారికి అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండేటి సతీష్, ఆదిమల్ల సందీప్, పాల్వాయి చంటి, ఆశ్రమ మేనేజ్మెంట్ ప్రతినిధి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్ పహాడ్ ఉపాధ్యాయుల వినూత్న చొరవ!

**పెన్ పహాడ్, జూలై 24 నేషనలిస్ట్ వాయిస్:**



మాటల్లో చెప్పడం కాదు.. చేతల్లో చూపించి పర్యావరణ పరిరక్షణలో పెన్ పహాడ్ మండల ఉపాధ్యాయులు సరికొత్త ఆదర్శాన్ని చాటారు. నిత్యం వాడే ప్లాస్టిక్ ప్లేట్ల వల్ల ప్రకృతికి జరుగుతున్న తీవ్ర నష్టాన్ని అరికట్టేందుకు, వారు ఒకే తాటిపైకి వచ్చి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా పక్కనబెట్టారు.మండల విద్యాశాఖ అధికారి రవి నేతృత్వంలో ఉపాధ్యాయులందరూ తమ మధ్యాహ్న భోజనానికి స్టీల్ ప్లేట్లను మాత్రమే ఉపయోగిస్తూ పర్యావరణ హితానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎంఈఓ రవి మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ఉపాధ్యాయులు తీసుకున్న ఈ వినూత్న చొరవ పాఠశాల విద్యార్థుల్లో కూడా పర్యావరణ స్పృహను, బాధ్యతను పెంపొందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బడిలోనే ఈ మార్పు మొదలవ్వడం శుభపరిణామమని కొనియాడారు.ఈ పర్యావరణ హిత కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యాల వినోద్, నల్ల శ్రీనివాసులు, అల్లాడి సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, నవీన్, నాగయ్య, మహేష్, రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ, లింగయ్య, రాంబాబు, సోమరాజు, గిరిధర్ రెడ్డి, శ్రీనివాస్, హరికృష్ణ, సతీష్, రాములు, స్నేహలత, వాణి, సరిత, గిరిజ, పద్మ, నాగమణి, మాధవి తదితరులు పాల్గొన్నారు. ప్లాస్టిక్ మహమ్మారిపై పెన్ పహాడ్ ఉపాధ్యాయులు యుద్ధం ప్రకటిస్తూ తీసుకున్న ఈ నిర్ణయాన్ని మండల ప్రజలు, విద్యాభిమానులు ముక్తకంఠంతో ప్రశంసిస్తున్నారు.

# 27న జర్నలిస్టుల ఛలో పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

**హుజురాబాద్ జులై 24 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే 'ఛలో పార్లమెంట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు పిలుపునిచ్చారు. శుక్రవారం హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఛలో పార్లమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లేందుకు దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌లను పునరుద్ధరించడం, జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకురావడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు, జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి చట్టబద్ధత కల్పించడం వంటి ప్రధాన డిమాండ్లపై కేంద్రం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న 50 శాతం రైల్వే ప్రయాణ రాయితీని కోవిడ్ సమయంలో నిలిపివేశారని, ఇప్పటివరకు పునరుద్ధరించకపోవడంతో వేలాది మంది పాత్రికేయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సౌకర్యాన్ని వెంటనే తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా రంగం విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పలు రాష్ట్రాల్లో రిటైర్డ్ జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఒకే విధమైన జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో జర్నలిస్టులపై దాడులు, హత్యలు, అక్రమ కేసులు పెరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రత్యేక జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించడంతో పాటు పాత్రికేయ సంఘాలు,



జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపుపై సుప్రీంకోర్టు తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 27న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నాలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు వెల్లడించారు. బీసీ జేఏసీ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు టి డబ్ల్యూ జేఎఫ్ చేస్తున్న ధర్నాకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్, నాయకులు రాఘవుల శ్రీనివాసు, రాజేంద్రప్రసాద్, ఇప్పకాయల సాగర్, శంకర్, శ్రీనివాస్, రవీందర్, కొండ గణేష్, వెంకన్న, కొలిపాక క్రాంతికుమార్, మామునూరి ప్రవీణ్ కుమార్, సంగం సత్యనారాయణ, శ్రీనివాస్, సంగం శ్రీనివాస్, సొల్లు శంకర్, కొక్కుల రవీందర్, పిట్ట శ్రీనివాస్, గొల్లపల్లి రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకల నిర్వహణ కోసం నగరపాలక సంస్థ ప్రత్యేక ప్రణాళిక... విస్తృత ఏర్పాట్లు.

- మేయర్ కోలగాని శ్రీనివాస్ ఆదేశాలతో ఏర్పాట్లకు సమాయత్తమవుతున్న నగరపాలక సంస్థ...
- నగరంలోని అన్ని వినాయక మండపాలకు బల్దియా ఆధ్వర్యంలో ఉచిత విద్యుత్...
- నగరపాలక సంస్థ అధికారులకు వినాయక చవితి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేసిన మేయర్ కోలగాని శ్రీనివాస్

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్లో ఇటీవల ఘనంగా ముగిసిన బోనాల మహోత్సవాల విజయవంతమైన ఊపుతో, రానున్న వినాయక చవితి ఉత్సవాలను నగర చరిత్రలోనే అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నగర పాలక సంస్థ సమగ్ర కార్యాచరణను సిద్ధం చేసింది. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశాల మేరకు అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఈమేరకు శుక్రవారం రోజున వినాయక చవితి ఏర్పాట్లపై మేయర్ కోలగాని శ్రీనివాస్ దిశా నిర్దేశం చేశారు. నగరపాలక సంస్థ అధికారులతో సమావేశం మేయర్ కోలగాని శ్రీనివాస్ సమావేశం నిర్వహించి వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం చేపట్టాల్సిన పనులు , తీసుకోవాల్సిన చర్యల కోసం ఆదేశాలు ఇచ్చారు. ప్రధానంగా వినాయక మండపాలకు వెళ్లే ప్రధాన రహదారుల్లో గుంతలను పూడ్చడం, అవసరమైన చోట్ల రోడ్డు ప్యాచ్‌వర్క్లు చేపట్టడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యాలు కల్పించడం వంటి పనులను ఉత్సవాలకు ముందే పూర్తి చేయనున్నారు.

**వినాయక మంటపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం.**

నగరంలోని అన్ని వినాయక మండపాలకు అవసరమైన విద్యుత్ సౌకర్యం కల్పించే అంశంపై టీజీ ఎన్ పీడీసీఎల్ అధికారులతో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. మండపాలకు సంబంధించిన విద్యుత్ బిల్లులను నగర పాలక సంస్థ నిధుల ద్వారా చెల్లించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. లి లిటవర్ సర్కిల్ సుందరీకరణ: వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలోని టవర్ సర్కిల్‌ను ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణలు, ఆకర్షణీయమైన డెకరేషన్లతో సుందరీకరించి భక్తులకు కనువిందు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అధికారుల సమన్వయం: ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు టీజీ ఎన్ పీడీసీఎల్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య విభాగం , ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి బాధ్యతలను కేటాయించారు. ఈ కార్యక్రమాలకు అవసరమైన వ్యయాన్ని మున్సిపల్ నిధుల నుంచి కేటాయించనున్నారు.

**నగరంలో వినాయక నవరాత్రి**






**ఉత్సవాలను కన్నుల పండుగగా జరిగేలా చూస్తాం... నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**

"ప్రజల భాగస్వామ్యం, అన్ని శాఖల సమన్వయంతో కరీంనగర్‌లో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, కన్నుల పండుగ ఆదర్శవంతంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు , చర్యలు చేపడుతున్నట్లు మేయర్ కోలగాని శ్రీనివాస్ తెలిపారు. త్వరలో జరగబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే భిన్నంగా ఈసారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే సంకల్పంతో నగరపాలక సంస్థ ఉందని తెలిపారు. నగరంలోని అన్ని ప్రాంతాల వినాయక మండపాల నిర్వాహకుల విజ్ఞప్తుల ను పరిశీలించి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులపై అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా , భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలే మేలు

**ఎల్‌నినో ప్రభావంతో ఆత్మకూర్ మండలంలో తీవ్ర వర్షపాతం లోటు**

**రైతులు నీటిని పొదుపుగా వినియోగించి ఆరుతడి పంటల సాగు చేపట్టాలి**

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 24**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం)మండలం శుక్రవారం ఎల్‌నినో ప్రభావంతో ఆత్మకూరు మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసులు సూచించారు.ఆత్మకూర్ గ్రామంలో రైతులకు ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు,వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు విధానాలపై అవగాహన రైతులకు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆత్మకూర్ మండల హెడ్ కోటర్ వ్యవసాయ విస్తరణ అధికారులు బి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, ఆత్మకూరు మండలంలో ఈ సీజన్‌లో సాధారణంగా కంటే తక్కువ మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు రావడం జరిగింది.ఈ పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను అత్యంత పొదుపుగా వినియోగిస్తూ సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.ఒక ఎకరం వరి పంటకు వినియోగించే నీటితో మూడు నుంచి నాలుగు ఎకరాల వరకు ఆరుతడి పంటలను సాగు చేయవచ్చని వివరించారు. వరి స్థానంలో కందులు, ఆముదం,పొద్దుతిరుగుడు, జొన్నలు,వంటి ఆరుతడి పంటలతో పాటు కూరగాయల సాగు కూడా చేపట్టాలని సూచించారు. అలాగే నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు.ఒక ఎకరం వరికి అవసరమయ్యే నీటితో రెండు ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగు సాధ్యమవుతుందని,ఈ పంటకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సోదరులు,ఏఈఓ సౌమ్య గ్రహం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# టీ ఎన్జీవో ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ ఆర్థిక సహాయం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 24**

టీఎన్జీవో ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నాయకత్వం ఉద్యోగుల సమస్యల కోసం పోరాట పటిమ ప్రదర్శించడమే కాకుండా..... తల్లి ,తండ్రినీ కోల్పోయి ఆపదలో కష్టకాలంలో దిక్కు తోచని స్థితిలో ఉన్న ఆ నలుగురు ఆడ పిల్లలను అందుకొని ఇటీవల చనిపోయిన నర్సింగ్ (లస్కర్) కుటుంబానికి అపన్న హస్తం అందించి శుక్రవారం. తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ యూనియన్ చరిత్రలోనే ప్రప్రదంగా ప్రస్తుతం పనిచేస్తున్న చురుకైన జిల్లా నాయకత్వం ఒక్కటిగా నిలిచి ఆ కుటుంబాన్ని ఉడతా భక్తిగా చిన్న సహాయం చేసి ఆదుకోవడం ఆ నలుగురి ఆడపిల్లల కళ్ళల్లో ఆనందం నింపడం జరిగినది .... ఇంకా ముందు ముందు విపత్కాల పరిస్థితిలో అనుకోని సంఘటనలు జరిగి నలిగిపోతున్న ఇలాంటి మన ఉద్యోగ మరికొన్ని కుటుంబాలకు సైతం ఉడతా భక్తిగా సహాయ సహకారాలు అందిస్తూ మన వరవడిని ఇలాగే కొనసాగిద్దాం ... మన ఉద్యోగ కుటుంబాల్లో ఇకనుండి మీకు మేము సైతం ఉన్నామంటూ ధైర్యాన్ని వారి కళ్ళల్లో మన వంతు కొంచమైనా ఆనందాన్ని వెలుగులను నింపుదామని యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి కార్యదర్శి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న పలు యూనియన్ జిల్లా నాయకులు రాజకీయ నాయకులు అధికారులు తోటి ఉద్యోగస్తులు పలువురు వీరిని అభినందనలతో ముంచేత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తొక్కేపాండా సురేష్, కోశాధికారి ఈశ్వర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాటి మల్లారెడ్డి ఆఫీస్ ఇంచార్జ్ సూరిబాబు పాలేరు డివిజన్ నాయకులు ఉల్లోజు వెంకన్న తదితరులు పాల్గొని వారికి పూర్తి సహాయ సహకారాలు అందించారు



# స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే ఘనంగా వేడుకలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 24**

గౌహతి ఐ.ఐ.టి. ప్రొఫెసర్స్ డావరాజ్‌కుమార్, డావశిరీష. ముఖ్య అతిధులుగా పాల్గొని, ఫ్రెషర్స్ డేను ఘనంగా ప్రారంభించారు. స్థానిక శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు సూర్య రిసార్ట్ యందు నిర్వహించిన ఫ్రెషర్స్ డేకు గౌహతి ఐ.ఐ.టి. ప్రొఫెసర్స్ డావరాజ్‌కుమార్, డావశిరీష ముఖ్య అతిధులుగా పాల్గొని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు మరియు కొండా కృష్ణవేణి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌహతి ఐ.ఐ.టి. ప్రొఫెసర్స్ డావరాజ్‌కుమార్, డావశిరీష మాట్లాడుతూ, ఖమ్మంలో స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డేలో పాల్గోనడం ఎంతో సంతోషంగా ఉంది అంటూ, జె.ఈ.ఈ.మెయిన్స్, అడ్వాన్స్‌లో సీటు లక్ష్యంగా సాధన చేసే విద్యార్థులు క్రమశిక్షణ అంకితబావం, ధృడమైన సంకల్పం, నిరంతర ఉపాసన, తెలుసుకోవాలని ఆసక్తి, స్థిరత్వం, వినయం, కృతజ్ఞత భావం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని నేటి యుతవతరానికి చాలెంజ్‌గా మారిన సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు గ్రూప్ స్టడీస్ చేయడం, బయటికి చదవడం వలన వారు చదివిన అంశాలు బాగా జ్ఞాపకం ఉంటాయని, అలాగే గొప్ప వ్యక్తులు జీవిత చరిత్రలు చదివి స్పూర్తి పొందాలని, ఈ వయస్సులో ఉండే ఒత్తిడిని అదిగమించి సమయాన్ని సంపూర్ణంగా వినియోగించుకుంటూ కాలేజ్‌లో ఉన్న జె.ఈ.ఈ.మెయిన్స్, అడ్వాన్స్ సీనియర్ ఫ్యాకల్టి భోదనలు శ్రద్ధగా వింటూ నిరంతర సాధన చేసి, మీ తల్లిదండ్రుల ఆశయాలకనుగూణంగా ఐ.ఐ.టి. సీటే లక్ష్యంగా నిరంతరమైన కృషితో సాధ్యమవుతుందని విద్యార్థులను ఉత్సాహపరిచి వారిలో స్పూర్తిని నింపారు. మరియు ఐ.ఐ.టి.గౌహతిలో ప్రొఫెసర్స్‌గా ఉన్న మమ్ములను పిలిచి విద్యార్థులకు పరిచయం చేసి వారిని ప్రేరేపించడానికి స్టెమ్‌స్పార్క్ మేనేజ్‌మెంట్ కొండా శ్రీధర్‌రావు గారు చేసిన ప్రయత్నానికి అభినందనలు తెలుపుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో కాలేజ్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ 2024-2025 సంవత్సరమున జె.ఈ.ఈ.మెయిన్స్, అడ్వాన్స్ సీట్లే లక్ష్యంగా స్థాపించబడిందని మొదటి ప్రయత్నంలోనే ఎక్కువ మంది విద్యార్థులు ఐ.ఐ.టి., యన్.ఐ.టి., ఐ.ఐ.ఐ.టి. వంటి ప్రతిష్టాత్మక సీట్లు మరియు ఎప్‌సెట్‌లో స్టేట్ బెస్ట్ ర్యాంకుతో పాటు ఎక్కువ మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ కాలేజ్‌లలో సీట్లు



సాధించారని, భవిష్యత్‌లో ప్రతి విద్యార్థి ఐ.ఐ.టి., యన్.ఐ.టి., ఐ.ఐ.ఐ.టి.లలో సీట్లు సాధించడానికి బాటలు పడ్డాయని తెలియజేసారు. నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన మెయిన్స్, అడ్వాన్స్ ఫ్యాకల్టితో నిరంతర ప్రణాళిక, శ్రద్ధతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తల్లిదండ్రుల ఆశలకు, విద్యార్థుల ఆశయాలకు అనుగూణంగా కృషి చేస్తున్నామని తెలుపుటకు మా విద్యార్థులు సాధించిన సీట్లే సాక్ష్యమని తెలియజేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు .

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయ అందజేసిన : కాసాల జనార్ధన్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం జులై 24**

నల్గొండ జిల్లా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన భూతరాజు పెద్ద సత్తయ్య అకాల మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్రపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాసాల జనార్ధన్ రెడ్డి శుక్రవారం సత్తయ్య కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు,మాజీ సర్పంచ్ తీగల సుభాష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కాసాల పాండురంగారెడ్డి, చొప్పరివారి గూడెం గ్రామ సర్పంచ్ జాల వెంకన్న,వార్డ్ మెంబర్ తిరుమణి శ్రీనివాస్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు వందనపు నరేందర్, కట్కూరి రంగారెడ్డి, తీగల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## యదేచ్ఛగా బఫర్ జోన్ లోనే అరోరా ఇంజనీరింగ్ కళాశాల

బఫర్ జోన్ లో నిర్మించిన ఈ కళాశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన ఎంసిపిఐ (యు) మండల కార్యదర్శి ముడి మార్టిన్

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి జూలై 24**

పర్వతాపూర్ సర్వేనెంబర్ 1 లోని నాలా,బఫర్ జోన్ లో నిర్మించిన అరోరా ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని మేడిపల్లి మండల తహసిల్దార్ ఎంసిపిఐ (యూ) మండల కార్యదర్శి ముడి మార్టిన్ అధికారులను కోరారు. ఈ మేరకు గ్రామ నక్షాతో కూడిన ఫిర్యాదును తహసిల్దార్ కి అందజేశారు. ఈ సందర్భంగా ముడి మార్టిన్ మాట్లాడుతూ.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ డివిజన్ పరిధిలోని పర్వతాపూర్ సర్వేనెంబర్ 1లో 25 మీటర్ల నాలా, 9 మీటర్ల బఫర్ జోన్ వదలకుండా నాలా పక్కనే అరోరా ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం చేశారని తెలిపారు. ఫలితంగా అరోరా కళాశాలను ఆసరా చేసుకుని మరి కొంతమంది బఫర్ జోన్ లోనే నిర్మాణాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే అధికారులు 25 మీటర్ల నాలా, 9 మీటర్ల బఫర్ జోన్ మార్కింగ్ చేయాలని అధికారులకు సూచించారు. అలాగే నాలా పక్కనే భారీ నిర్మాణం చేసిన అరోరా ఇంజనీరింగ్ కళాశాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై చర్యలు లేనిపక్షంలో జిల్లా కలెక్టర్, హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు.










## ఆర్టీసీ ప్లేజ్ "సే నో టు టుబాకో"

ఆర్టీసి బస్సులను డ్రైవర్ లు ఉమ్మి తొట్టి లు గా వాడితే ఎలా.?!"

టొబాకో కంట్రోల్ హీరో "మాచన"

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ నల్గొండ జులై 24**




బస్సులో ప్రయాణించే వారికి విలువ లేనట్టా..అని ఆర్టీసీ నల్గొండ ఆర్ ఎమ్ ను ప్రశ్నించారు.వినియోగదారుల వ్యవహారాలు, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్, టొబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత మాచన రఘునందన్.. విధి నిర్వహణ లో ఉన్న ఆర్టీసీ సిబ్బంది పొగాకు ఉత్పత్తులను వినియోగించడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడటమే గాక అసౌకర్యానికి గురవుతారని,ఈ మేరకు "సే నో టు టొబాకో" నిబంధన గట్టిగా అమలు చేయాలని ఆర్టీసీ నల్గొండ ఆర్ ఎమ్ ను ఆయన కోరారు.శుక్రవారం ఆయన నల్గొండ లో మాట్లాడుతూ..ఆర్ టీ సి సిబ్బంది డ్యూటీ లో ఉండగా..పొగాకు ఉత్పత్తుల ను వినియోగించడం వల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతారని రఘునందన్ అన్నారు. పబ్లిక్ సర్వీస్ లో ఉన్న వారు తమ తమ అలవాట్లకు స్వస్తి చెప్పాలని రఘునందన్ సూచించారు.ఉద్యోగానికి దరఖాస్తు చేసేటప్పుడే "మాకు పొగాకు ఉత్పత్తుల ను వినియోగించే అలవాటు లేదు" అనే వ్రాత పూర్వక హామీ పత్రం ఇస్తేనే కొలువు అనే నిబంధన పెట్టాలని రఘునందన్ స్పష్టం చేశారు.

## నిలిచిన రహదారి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 24**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం) మండలం శుక్రవారం ఆత్మకూరు మండలం నుంచి మోత్కూరు వెళ్లే ప్రధాన రహదారిలో సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో,ఆ మార్గంలో ప్రయాణిస్తున్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు, రవాణా,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అక్కడే ఆగి రోడ్డు పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో కలిసి రోడ్డు పరిస్థితిని పరిశీలించి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.అనంతరం సంబంధిత కాంట్రాక్టర్‌తో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పనులు నిలిచిపోవడానికి గల కారణాలపై వివరణ కోరారు.కాంట్రాక్టర్ కు మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ,ఎట్టి పరిస్థితుల్లోనూ రెండు నుంచి మూడు రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించాలని సూచించారు.అలాగే యాదగిరిగుట్ట - తుర్కపల్లి రహదారిలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.నిర్దేశించిన గడువులో పనులు ప్రారంభించకపోతే సంబంధిత టెండర్‌ను రద్దు చేసి,ఇతర ఏజెన్సీలకు అప్పగించి రోడ్డు నిర్మాణపు పనులు పూర్తి చేయిస్తామని మంత్రి కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు.ప్రజలకు అసౌకర్యం కలిగేలా పనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని స్పష్టం చేశారు.దీనికి స్పందించిన కాంట్రాక్టర్,రెండు నుంచి మూడు రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి,వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యాన్ని సహించబోమని, ఆలేరు నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో,నిర్ణీత గడువులో పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్ అండ్ బి అధికారి సరిత,మండల అధ్యక్షులు కందడి అనంతరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం లో సాయి నాధుడికి కొత్త నోటులతో అలంకరణ , పూర్ణాహుతి ,అన్నంతో అభిషేకం , సుదర్శన్ హోమం , పంచమృతంతో అభిషేకలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 24**

ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం 16వ గురుపౌర్ణమి వేడుకలలో బాబా వారికి అన్నంతో అభిషేకం మరియు కనకాభిషేకం , చండీ హోమం జరిగింది . అదేవిధంగా బాబా వారి మందిరంలో గత నాలుగు రోజులుగా లక్ష్మీ గణపతి హోమం , ఆంజనేయ హోమం , సుదర్శన్ హోమం లు జరిగాయి . చివరి హోమం చండీ హోమం మరియు పూర్ణాహుతి జరిగింది . 108 యజ్ఞ కలశాలతో పంచమృతంతో అభిషేకలు జరిగింది . బాబా వారిని కొత్త నోటులతో అలంకరించారు .ఈ కార్యక్రమానికి షిరిడి సాయి మందిరం చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు , సెక్రటరీ అరవపల్లి నిరంజన్ , పొట్టి ప్రసాద్ , కురువెళ్ల జగన్మోహన్రావు , కాకరపర్తి సూర్యనారాయణ , వేములపల్లి శ్రీనివాసరావు , వేములపల్లి నరేష్ , గన్నవరపు నాగేశ్వరరావు , కుసుమ శ్రీనివాసరావు , హనుమంతరావు , నూనె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .





## స్మార్ట్ కిడ్జ్ లో హోరెత్తిన బోనాల జాతర సంబురం

"బోనం సమర్పించే భక్తిడ అమ్మవారి కరుణ పొందే శక్తిడ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు." బోనాలతో కనువిందు చేసిన చిన్నారులు

అమ్మవారికి బోనాలతో ప్రత్యేక పూజలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 24:**





తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తున్న బోనాల సంబురాలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం హోరెత్తాయి. డప్పు దరువులతో, పోతురాజు వేషధారణలతో, అమ్మవారి వేషధారణలతో బోనాలు తలపై పెట్టుకుని పాఠశాల విద్యార్థులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. పాఠశాల విద్యార్థులు తమ గృహాలనుంచి బోనాల కుండలతో పాఠశాల ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం బోనాలకు, గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలను తలపై పెట్టుకున్న విద్యార్థినిలు, ఉపాధ్యాయులు బోనాలతో భారీ ఎత్తున గ్రామోత్సవం నిర్వహించి, అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామోత్సవం ముందు పోతురాజు వేషధారణలతో విద్యార్థులు. ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల సంబురాలు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. ఈ బోనాల వేడుకలు మన తెలంగాణ ప్రాంతాలకే గొప్ప గౌరవాన్ని తీసుకుని వస్తున్నాయని, ప్రపంచవ్యాప్తంగా బోనాల సంబరాలకు ప్రత్యేక స్థానం ఏర్పడిందన్నారు. ఈ బోనాల సంబరాన్ని ఇకముందు కూడా కొనసాగించాల్సిన బాధ్యత నవతరం పైనే ఉందని తెలియజేశారు. బోనాల వేడుకల విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బోనాల సంబురాలు. నిర్వహించామని, ఈ వేడుకలతో విద్యార్థులలో మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల గౌరవం, ఆనందోత్సవాలు వెల్లి విరిసాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న లింగాల సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాసరెడ్డి

**పెన్ పహాడ్, జూలై 24 నేషనలిస్ట్ వాయిస్:**



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం లింగాల గ్రామ సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి అభినందనీయమైన నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల సమయంలో, తమ పిల్లలకు సాయంత్రం వేళల్లో ట్యూషన్ పెట్టించాలని తల్లిదండ్రులు కోరిన కోరికను ఆమె నెరవేర్చారు. ఇచ్చిన మాట ప్రకారం, సర్పంచ్ తన సొంత ఖర్చులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేక ట్యూషన్ సెంటర్‌ను ప్రారంభించారు.పేద పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సర్పంచ్ చేస్తున్న ఈ కృషిపై గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీవ్ర సంతోషాన్ని, హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ ట్యూషన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ చొరవను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూపీఎస్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జిహెచ్ఎం ఎండి షరీఫ్, ఇంచార్జి హెచ్ఎం కాసిం, ఉపసర్పంచ్ రణపంగా లచ్చయ్య, మాజీ సర్పంచ్ జూకురి అంజయ్య గ్రామ ప్రముఖులు రణపంగ నరసయ్య, మామిడి సైదులు, మామిడి చంద్రం, డాక్టర్ అంజయ్య, రణపంగ విజ్ఞాన్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి, గోవింద్, సతీష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## రంపచోడవరం నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి ఎటపాక మండల కమిటీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 24.**



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శన నిమిత్తం విచ్చే సినటువంటి రంపచోడవరం నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు కర్రీ పాపా రాయుడు గారిని ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి (ఎటపాక మండల సోషల్ మీడియా కమిటీ విభాగం అధ్యక్షుడు), మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, పురుషోత్తపట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు సారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఐటీ విభాగం అధ్యక్షుడు అన్నెం జయచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రగొర్ల నరసింహారావు, మండల కార్యదర్శి ముక్కు కల్పన, పబ్లిసిటీ విభాగం అధ్యక్షుడు ముత్తి బోయిన రాము, కన్నాయి గూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు చల్ల మణి, కాటిబోయిన నాగరాజు, ముక్కు శీను, నడిపింటి దుర్గాప్రసాద్, కొత్తపల్లి సాత్విక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు పురుగుల భోజనం : కొమ్ము గణేష్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ మునుగోడు జులై 24**





నల్గొండ జిల్లా మునుగోడు మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాలలో పురుగుల భోజనం ఘటన అత్యంత అమానుషం బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలినీ సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ డిమాండ్ చేశారు.మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు వడ్డించిన భోజనంలో పురుగులు రావడం రాష్ట్ర విద్యా వ్యవస్థకు తీరని మచ్చ అని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు,పేద,బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ పాఠశాలల్లోనే విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడడం దారుణమన్నారు. విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన ప్రభుత్వం, పురుగుల భోజనం అందించే స్థాయికి వ్యవస్థను దిగజార్చడం సిగ్గుచేటని మండిపడ్డారు,విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిన ఈ ఘటనపై ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా వెంటనే ఉన్నతస్థాయి విచారణ జరిపి,సంబంధిత ప్రిన్సిపాల్,క్యాటరింగ్ కాంట్రాక్టర్,ఆహార నాణ్యతను పర్యవేక్షించాల్సిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి,వారి మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు,రాష్ట్రవ్యాప్తంగా అన్ని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అందిస్తున్న భోజన నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,విద్యార్థులకు పరిశుభ్రమైన,నాణ్యమైన, పోషకాహారం అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు,పేద విద్యార్థులు చదువుకోవడానికి వచ్చిన రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్లక్ష్యానికి కేంద్రాలుగా మార్చితే ప్రజలు సహించరని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యంతో నిర్లక్ష్యం చేసిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాల్సిందేనని కొమ్ము గణేష్ స్పష్టం చేశారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం జులై 24**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి50 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. భగవంతుని దయతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, ఇంద్రపాలనగరం, సిరిపురం సర్పంచులు గర్దాస్ విక్రమ్, అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు రేఖ యాదయ్య, బందెల యాదయ్య, ఎండి అమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, ఎస్కె చాందు, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేశం, బాలగోని నరసింహ, బొడ్డు అల్లయ్య, లవణం రాము, రవ్వ నరసింహ, ఆవుల నరేందర్, జెట్టి శివప్రసాద్, మామిళ్ళ కుమార్, బుర్ర శ్రీశైలం, నల్ల సైదులు, గాదె శంకర్, కట్ట భానుశ్రీ ,రాస వెంకటేశ్వర్లు, మోటి రవీందర్, గర్దాస్ కరుణాకర్, ఎండి అజాజ్ ఖాన్, లవణం ఉపేందర్, నక్క శంకరయ్య, లింగారావు, బొడ్డుపల్లి రాజు, చిప్పలపల్లి రవి, నోముల లింగస్వామి, బాసాని రాజు, బీరం రాజిరెడ్డి, మేడబోయిన మహేష్, గట్టు రాములు, సంగిశెట్టి శివ, రేమిడాల వెంకన్న, వంగాల సాయి, సంఘీ ఐలయ్య, కొమ్మనగోని రమేష్ ,మోటే నరేష్ ,గంగాదేవి జంగయ్య, నోముల పెద్ద శంకర్, ఏషబోయిన బిక్షం, కోసనీ అంజయ్య ,గట్టు సోములు, రాము, అంజయ్య, వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.



# రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని నేడు బిజెపి పాదయాత్ర

**ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతో శ్రీధర్ యాదవ్ పాదయాత్ర**

**శంషాబాద్. జూలై 24. నేషనలిస్ట్ వాయిస్ .**



హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుండి షాబాద్ వెళ్లే రోడ్డు అధ్వానంగా మారిన ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీటీసీ బైతి శ్రీధర్ యాదవ్ పాదయాత్ర చేపట్టారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ నుండి శంషాబాద్ మండలంలోని అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ఇందిరానగర్ నుండి మొదలయ్యే పాదయాత్ర రాజీవ్ గృహకల్ప, యాదవ బస్తి, ప్రకాష్ నగర్ , రాల్లగూడ, అరవింద్ కాలనీ, సిద్దేశ్వర కాలనీ, మధురానగర్, ఆర్బీనగర్ మీదుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందని తెలిపారు. పాదయాత్ర కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాషా ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని శ్రీధర్ యాదవ్ పిలుపునిచ్చారు .

# ఇస్కాన్ పూరి జగన్నాథ యాత్రలో పాల్గొన్న డాక్టర్ జీవి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై**



ఖమ్మం నగరంలో శుక్రవారం ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో నాలుగవసారి పూరి జగన్నాథుడి రథయాత్ర నిర్వహించారు. ఈ రథయాత్రలో రక్ష హాస్పిటల్ అధినేత భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్యవర్గ సభ్యులు. డా, గోంగూర వెంకటేశ్వర్లు వివేకానంద సేవా సమితి చైర్మన్ మోత్కూరి నాగేశ్వరావు లు పాల్గొన్నారు

# ఆగస్టు 15లోపు ప్రతి విద్యార్థికి యూనిఫాం అందాలి

**అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలి**

**యూనిఫాంల స్టిచ్చింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి**

**ఇందిరమ్మ ఇళ్లు, వివో భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి**

**ఎల్ నినో నేపథ్యంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు**

**గ్రామాలాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి**

**పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, బిల్లులు త్వరితగతిన పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..**

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

: ఆగస్టు 15లోపు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ యూనిఫాంలు అందేలా అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాల ద్వారా యూనిఫాంల స్టిచ్చింగ్ పనులను వేగవంతం చేసి, ఏ ఒక్క విద్యార్థి కూడా యూనిఫాం లేకుండా మిగలకుండా పకడ్బందీగా ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం సాయంత్రం అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీపీఓ జగదీశ్వర్, డీఆర్డీఓ గీత, జెడ్పీ సీఈఓ పవన్ కుమార్, జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యూనిఫాంల తయారీ, గ్రామాల్లో తాగునీటి సరఫరా, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, వివో భవనాల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి కొరత రాకుండా ముందస్తు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలు జరిగేలా చూడాలని, వివో భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాకు 332 వివో బిల్డింగులు మంజూరు అయ్యాయని నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. పెన్షన్ మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, బిల్లులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి, శానిటేషన్ డ్రైవ్‌ను మోడల్‌గా నిర్వహించాలని తెలిపారు. అలాగే నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్‌పై గ్రామ గ్రామాన ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, జలసిరి కింద నీటి సంరక్షణ పనులను ముమ్మరం చేయాలని, గ్రామాలను అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ విషయంలో నిర్లక్ష్యం ఉండరాదని, "ఏ ఒక్క విద్యార్థికి యూనిఫాం అందలేదనే ఫిర్యాదు రాకూడదు" అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



# విద్యార్థులపై లాఠీచార్జీ అప్రజాస్వామికం

**నీట్ లీక్ పై న్యాయం కోరితే లాఠీలా..?**

**విద్యార్థుల గొంతు నొక్కొద్దు..**

**కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**

**విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 24**

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నీట్ పేపర్ లీక్ తర్వాత ఆందోళనతో మరణించిన విద్యార్థులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, భవిష్యత్తులో ఆరోపణలకు తావు లేకుండా పరీక్షలు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని, సంసద్ ముట్టడికి బయలుదేరిన విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేయటాన్ని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, పెద్దమునగాల పాఠశాల విద్యార్థులు ఖండిస్తూ పాఠశాల ప్రాంగణంలో నిరసన తెలియజేశారు. జూలై 20న పార్లమెంటు ముట్టడికి బయలుదేరిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయటం వలన వందలాది మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడటమే కాకుండా ఒక విద్యార్థిని కూడా మరణించటానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ కావటం, సిబిఎస్ఈ పరీక్షల మూల్యాంకనంలో తప్పులు దొర్లటం, నీట్ పరీక్ష నిర్వహణలో లోపాలు తలెత్తడంతో దరిదాపు 55 లక్షల మంది విద్యార్థులు ఆందోళనకు గురైనారు కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ వైఫల్యాలకు బాధ్యత వహించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు విద్యార్థుల కు ఎలాంటి భరోసా ఇవ్వలేకపోయిందని కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులతో పాటు డేగల వెంకటేశ్వర్లు, సోలా శీను, పిట్టల వెంకటేశ్వర్లు, దాడే శీను, గన్నరపు అప్పారావు, వెంకయ్య తదితరులున్నారు.



# జుమ్మా నమాజ్ అనంతరం ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై అవగాహన

**దరఖాస్తు పత్రం3ను త్వరగా బూత్ స్థాయి అధికారికి అందజేయాలి**

**అడ్వకేట్ మహమ్మద్ జమాల్ షరీఫ్**

**జనగామ, జూలై 24 (నేషనలిస్ట్ వాయిస్):**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరు దరఖాస్తు పత్రం3ను పూర్తి వివరాలతో నింపి సంబంధిత బూత్ స్థాయి అధికారికి వీలైనంత త్వరగా అందజేయాలని జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, జనగామ జిల్లా ముస్లిం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, అడ్వకేట్ మహమ్మద్ జమాల్ షరీఫ్ పిలుపునిచ్చారు.శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం జనగామ పట్టణంలోని ఏక్ మినార్ మసీదులో ప్రజలను ఉద్దేశించి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2002 ఓటరు జాబితాలో పేరు లేని వారు కూడా తప్పనిసరిగా దరఖాస్తు పత్రం3ను నింపి బూత్ స్థాయి అధికారికి అందజేయాలని సూచించారు.దరఖాస్తు పత్రంలో పేరు, తండ్రి పేరు, తల్లి పేరు, జీవిత భాగస్వామి పేరు, ఓటరు గుర్తింపు కార్డు సంఖ్య, ఆధార్ సంఖ్య, చరవాణి సంఖ్య తదితర వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని తెలిపారు. వివరాల్లో తప్పులు ఉంటే సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేసే అవకాశం ఉందన్నారు. విదేశాల్లో ఉన్న ఓటర్ల తరఫున వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు పత్రాలు నింపి, సంతకం చేయించి బూత్ స్థాయి అధికారికి అందజేయవచ్చని చెప్పారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు పత్రాలు సమర్పించాలని, చివరి రోజుల్లో వ్యవస్థపై అధిక భారం పడే అవకాశం ఉందని వివరించారు.ఒక వ్యక్తి పేరు ఒకే ఓటరు జాబితాలో మాత్రమే ఉండాలని, రెండు చోట్ల నమోదు ఉండకూడదని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పరిచయస్తులు కూడా దరఖాస్తు పత్రాలు నింపేలా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని కోరారు.ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ దరఖాస్తు పత్రాలకు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం 9908374693 నంబర్‌లో తనను సంప్రదించవచ్చని, ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అడ్వకేట్ మహమ్మద్ జమాల్ షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ గాలిబ్ మొహియుద్దీన్, సలీం, అలీముద్దీన్, ఫజల్, అబ్దుల్ మన్నాన్ రజీ, మహమ్మద్ ఇక్బాల్, అజం, అఫ్జల్, అఫ్సర్, జానీ, హకీం సల్మాన్, బాబా, మెహబూబ్, మౌలానా ముఫ్తీ అన్సార్, మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 24**

శుక్రవారం కామేపల్లి: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. కల్వకుంట్ల తారక రామారావు. జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కామేపల్లి మండలంలోని కొత్తలింగాల, ముచ్చర్ల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, బీఆర్ఎస్ నాయకులు కేక్ కత్తిరించి కేటీఆర్కు దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మూడ్ కృష్ణా ప్రసాద్, సామ మోహన్ రెడ్డి, మల్లంపాటి శ్రీనివాసరావు, పుచ్చకాయల బాబు, తూము వెంకటేశ్వర్లు, అజ్మీర రాజు, బత్తుల పుల్లయ్య, ఆదూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# బిఎల్ఏ,బిఎల్ఏ సూపర్వైజార్లతో ప్రత్యేక సమావేశం

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(జూలై 24)**

పట్టణంలోని బిఎల్ఏ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమావేశానికి ఎస్ఐఆర్ కోరుట్ల నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మానాల మోహన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేయాలని, ప్రతి బ్లాక్ బిఎల్ఏ, బిఎల్ఏ సూపర్‌వైజర్ సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని బిఎల్ఏ, బిఎల్ఏ సూపర్‌వైజర్లకు సూచించారు.ఈ సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అజేయ్, అలాగే కో-ఆప్షన్ సభ్యుడు మాధవ రెడ్డి లను జువ్వాడి నర్సింగ్ రావు,మానాల మోహన్ రెడ్డిలు శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రైసుద్దీన్ మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి,మున్సిపల్ వైస్ చైర్మన్ నవీన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# నార్సింగి లోని నాగార్జున స్కూల్‌లో ఘనంగా జగన్నాథ రథయాత్ర

**నార్సింగి,జూలై 24(నేషనలిస్ట్ వాయిస్).**



నార్సింగి గ్రామంలోని నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారదా విద్యానికేతన్‌లో జగన్నాథ రథ యాత్ర వేడుకలు శుక్రవారం అత్యంత వైభవం గా జరిగాయి. పాఠశాల ప్రాంగణం నుండి ప్రారంభమైన ఈ రథయాత్ర లక్ష్మమ్మ గుడి వరకు మేళతాళాల మధ్య శోభాయమానంగా సాగింది. అందంగా అలంకరించిన రథంపై జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవుళ్ల విగ్రహాలను ఉంచి ఊరేగించారు. వందలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, పురప్రముఖులు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగారు. ఈ సందర్భంగా విద్యార్థులు జగన్నాథ, బలభద్ర, సుభద్రలతో పాటు దశావతారాల వేషధారణలతో అలరించారు. అలాగే దాండియా, కోలాటాలు ఆడుతూ మన సంస్కృతీ సాంప్రదాయాలను చాటిచెప్పారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ నీరజ ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మంది భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి డీసీసీ చల్లా నరసింహారెడ్డి, పూర్ణిమ భరత్ కుమార్, క్యాతం అశోక్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, మాజీ కౌన్సిలర్ ఉషారాణి, కైరంకొండ వినోద్ కుమార్, మాజీ ఎంపీటీసీ జల్లి సాయిరాం ముదిరాజ్ మరియు ఇస్కాన్ ప్రతినిధులు హాజరై రథయాత్రలో పాల్గొన్నారు.

# ఆస్తి కోసం వదినపై హత్యాయత్నం

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్ (జూలై24)**

ఆస్తి కోసం స్వంత వదినపై హత్యాయత్నం జరిగినట్టు మెట్ పల్లి డియస్పి ఏ. రాములు తెలిపారు.ఇటీవల మెట్పల్లి పట్టణంలో జరిగిన కాల్పుల ఘటన కేసు వివరాల్ని శుక్రవారం ఆయన వెల్లడించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మెట్పల్లి పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన గోనెల శంకర్ అలియాస్ జేసీబీ శంకర్ (ఏ-1),గోనెల రాజం సొంత అన్నదమ్ములు.కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమి,నివాస గృహానికి సంబంధించి చాలా కాలంగా ఇరు కుటుంబాల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో ఏ-1 గోనెల శంకర్,అతని భార్య గోనెల అనూష (ఏ-2), కుటుంబ సభ్యులకు తెలియకుండా గోదూర్ రోడ్డులో ఉన్న సుమారు 58 గుంటల వ్యవసాయ భూమిని విక్రయించడంతో పాటు నివాస గృహాన్ని కూడా అనూష పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయమై రాజం, అతని భార్య గోనెల లక్ష్మి తమ వాటా కోరుతూ ప్రశ్నించడంతో ఇరు కుటుంబాల మధ్య తీవ్ర విభేదాలు ఏర్పడ్డాయి. ఈ ఆస్తి వివాదాల నేపథ్యంలో 2020లో ఒకసారి, 2023లో మరోసారి లక్ష్మి,ఆమె భర్తపై కర్రలతో దాడి చేసి ప్రాణహాని బెదిరింపులకు పాల్పడగా, ఆ రెండు సందర్భాల్లోనూ మెట్పల్లి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. అయినప్పటికీ వివాదాలు కొనసాగుతుండటంతో, లక్ష్మి అడ్డుగా ఉంటే ఆస్తి మొత్తం తమ ఆధీనంలోకి రాదనే ఉద్దేశ్యంతో ఆమెను హత్య చేయాలని ఏ-1, ఏ-2, ఏ-3 కుట్ర పన్నారు. ఆస్తి వివాదాన్ని శాశ్వతంగా ముగించేందుకు గోనెల శంకర్ (ఏ-1), అతని భార్య అనూష (ఏ-2), వారి బంధువు గోపి ముత్తయ్య (ఏ-3) తమ వద్ద జేసీబీ డ్రైవర్గా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ప్రయాగ్ రాజ్ జిల్లాకు చెందిన సచిన్ కుమార్ అలియాస్ సచిన్ వర్మ (ఏ-4)ను సంప్రదించారు. అనంతరం నిందితులు పలుమార్లు సమావేశమై హత్యను ఏ విధంగా అమలు చేయాలి, అనంతరం పోలీసుల దర్యాప్తును ఎలా తప్పుదోవ పట్టించాలి అనే అంశాలపై ముందుగానే ప్రణాళిక రూపొందించారు.వేసవి కాలంలో గోనెల లక్ష్మి, ఆమె భర్త ఇంటి ముందు వరండాలో నిద్రించే అలవాటు ఉండటంతో అదే అవకాశాన్ని ఉపయోగించుకుని కాల్చి చంపాలని నిర్ణయించారు. అనంతరం బయట నుంచి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు లేదా దోపిడీదారులు కాల్పులు జరిపినట్లుగా నమ్మించే కథనం సృష్టించాలని కూడా ముందుగానే కుట్ర పన్నారు.తేది 15-06-2026 అర్ధరాత్రి 1.30 గంటలకు ఏ-1, ఏ-2,ఏ-3 ప్రోత్సాహంతో ఏ-4 తన ముఖానికి రుమాలు కట్టుకొని ఏ-1కు చెందిన హోండా పాషన్ ప్రో మోటార్ సైకిల్పై లక్ష్మి ఇంటికి వెళ్లాడు. ముందుగా పరిస్థితిని గమనించి, అనంతరం ఇంటి ప్రాంగణంలోకి ప్రవేశించి వరండాలో నిద్రిస్తున్న గోనెల లక్ష్మిపై నాటు పిస్టల్తో కాల్పులు జరిపాడు.అయితే బుల్లెట్ లక్ష్యాన్ని తప్పి బాధితురాలి ఎడమ చెంప భాగంలో తగిలింది.కాల్పుల శబ్దం వినిపించడంతో ఏ-4 అక్కడి నుంచి పరారయ్యాడు. కాల్పుల అనంతరం నిందితులు ఈ ఘటనను గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు, కర్రలతో దాడి చేసినట్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ఏ-1 తనకు ఏమీ తెలియనట్లు పొరుగువారికి ఫోన్ చేసి నాటకం ఆడగా, ఏ-4ను వెంటనే ఉత్తరప్రదేశ్కు పంపించి కేసులో ఆధారాలు లభించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.






బాధితురాలికి జరిగిన శస్త్రచికిత్సలో ముఖం నుంచి బుల్లెట్ బయటకు రావడంతో కేసు దర్యాప్తు కీలక మలుపు తిరిగింది. పోలీసులు సాంకేతిక ఆధారాలు,సీసీటీవీ ఫుటేజీలు,సాక్షుల వాంగ్మూలాలు,ఆర్థిక లదేవీలు, మొబైల్ విశ్లేషణ, నిందితుల కదలికలను సమగ్రంగా పరిశీలించి హత్యకు పన్నిన కుట్రను ఛేదించారు. ఈ హత్యయత్నం కేసును విజయవంతంగా చెందించిన మెట్ పల్లి సి ఐ సురేష్ బాబు, ఎస్ ఐ కిరణ్ కుమార్ వారి దర్యాప్తు బృందన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్ పల్లి డివేస్పీ రాములు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆగస్టు 25లోగా ప్రభుత్వ విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు పంపిణీ చేయాలి: సీఎస్ సంజయ్ జాజు

**నార్సింగి, జులై 24,(నేషనలిస్ట్ వాయిస్).**

ప్రభుత్వ పాఠశాలలు మరియు గురుకులాల్లో 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఆగస్టు 25వ తేదీలోగా రెండు జతల ఏకరూప దుస్తులను (యూనిఫామ్లను) పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడారు. విద్యార్థుల కొలతలు తీసుకోవడం, స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు టైలర్ల ద్వారా కుట్టు పనుల ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.విసి అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత గడువులోగా యూనిఫాం తయారీ పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రోజువారీ లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. వస్త్రాల స్వీకరణ నుండి కటింగ్, కుట్టు పనులు మరియు పాఠశాలలకు అప్పగించే వరకు ప్రతీ దశలోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఎంఈఓలు, ఏపీఎంలు, హెచ్ఎంలు మరియు ఎస్ఎంసీలు కలిసికట్టుగా పనిచేస్తూ పనుల పురోగతిని ప్రతిరోజూ సమీక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, డీఆర్డీఓ కృష్ణారెడ్డి, డిఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, మెప్మా పీడీ వెంకట నారాయణ, గిరిజన సంక్షేమాధికారి రామేశ్వరి దేవి, ఆర్సీఓలు తదితర అధికారులు పాల్గొన్నారు.




## దర్యాప్తులో లోపాలుంటే ఎంత పెద్ద కేసైనా కోర్టులో విఫలమే: వెబినార్లో సుప్రీంకోర్టు అడ్వకేట్ పీయూష్ రాజ్

**నార్సింగి, జులై 24, (నేషనలిస్ట్ వాయిస్).**

ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో "ఊఅఫ్శీఎఎ శీట ఖఅ ఊఎనబఊఖశ్రీ: ఔష్ట్రం +శీశీస ×అజవర్అస్త్రఫ్అశీఅం ఖీఖఅశ్రీ అఅ జశీబతీం" అనే అంశంపై రాష్ట్రవ్యాప్త పోలీసు అధికారులకు శుక్రవారం ప్రత్యేక వెబినార్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు అడ్వకేట్ పీయూష్ రాజ్ రిసోర్స్ పర్సన్గా హాజరై ప్రసంగించారు. ఎంతటి అత్యుత్తమ దర్యాప్తునైనా దెబ్బతీసి, కోర్టులో నిందితులు నిర్దోషులుగా విడుదలయ్యేలా చేసే ఏడు ప్రధాన లోపాలు గురించి ఆయన సవివరంగా వివరించారు. ఎఫ్ఐఆర్ నమోదు, నేరస్థల పరిరక్షణ పంచనామా సాక్షుల వాంగ్మూలాలు, టెస్ట్ ఐడెంటిఫికేషన్ పరేడ్, సీజ్ చేసిన ఆధారాల కస్టడీ నిర్వహణ, ఎలక్ట్రానిక్ సాక్ష్యాలకు అవసరమైన చట్టబద్ధమైన సర్టిఫికెట్లు సమర్పించకపోవడం మరియు కోర్టులో దర్యాప్తు అధికారుల సాక్ష్యం వంటి విషయాల్లో జరిగే చిన్నచిన్న పొరపాట్లే కేసులు విఫలం కావడానికి ప్రధాన కారణాలని స్పష్టం చేశారు. అకాడమీ డీజీపీ & డైరెక్టర్ అభిలాష్ బిస్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వెబినార్లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 285 మంది ఎస్ఐలు, అంతకంటే పైస్థాయి అధికారులు వెబ్ ద్వారా హాజరయ్యారు. ఆర్బీవీఆర్ఆర్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ప్రొబేషనరీ డీఎస్పీలు, ఇండోర్ ఫ్యాకల్టీ అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్ వేమా శ్రీనివాసరెడ్డి, డీఎస్పీలు సతీష్ కుమార్, పి.జీ. రెడ్డి, ఆదూరి శ్రీనివాసరావు, దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి విద్యా సంచాలకులు సోమిరెడ్డి

**నార్సింగి,జూలై 24,(నేషనలిస్ట్ వాయిస్).**

పదో తరగతిలో 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి: విద్యా సంచాలకులు సోమిరెడ్డి బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్లో 14 మండలాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి విద్యా సంచాలకులు శ్రీ సోమిరెడ్డి ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విద్యాసంవత్సరం పదవ తరగతి విద్యార్థులలో 100% ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 600 మార్కులకు గాను 600 మార్కులు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని, వారికి నాణ్యమైన బోధనతో పాటు పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను (ఎన్రోల్మెంట్) పెంచేందుకు కృషి చేయాలని, ప్రతి నెలా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థుల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీతో పాటు రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేసి, నిత్యం పత్రికల్లో వచ్చే విషయాలు మరియు కొత్త అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. వెంకటేశం, సునీల్ కుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్లు భీమ్లా నాయక్, రవీందర్, గోవర్ధన్, లక్ష్మణమూర్తి, నరసింహులు, వివిధ మండలాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ఎస్వోలు, ఎంఐఎస్ రాఘవేందర్, సీఆర్పీ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద తూప్రాలో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

**కేటీఆర్ నాయకత్వంలో మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తుంది**

**శంషాబాద్. జూలై 24. నేషనలిస్ట్ వాయిస్ .**

బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మాజీ ఐ టీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 50 వ పుట్టిన రోజు వేడుకలు పెద్ద తుప్రా గ్రామంలోని మరియా సదన్ వృద్ధాశ్రమం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ అధ్యర్యంలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు . వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి అక్కడి వృద్ధులకు బ్రేడ్, పండ్లు పంపకాలు చేసారు. కె టీ అర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మరియా సదన్ లో ప్రతేక ప్రార్ధనలు చేయించారు. ఈ కార్యక్రమం లో శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావ్,ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, ఉపాధక్షులు రాజశేఖర్ గౌడ్, పెద్ద తుప్రా సర్పంచ్ సుమలత రాజు యాదవ్, జుకల్ సర్పంచ్ రాళ్ల బండి ప్రసాద్ గౌడ్,గ్రామా కమిటీ అధ్యక్షులు దిద్యాల శశికాంత్, పాక్స్ డైరెక్టర్ దిద్యాల గౌతమ్, కుమార్ యాదవ్ వార్డ్ సభ్యులు నల్లోల అశోక్, దిద్యాల నరేష్, దిద్యాల సునీత రాజు, స్థానిక నాయకులు దాసు,విజయ్, చింటూ,అరవింద్, శివ, ప్రకాష్ , నగేష్, మహేష్,దాసు, సాయి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులపై జరిగిన దాడులు బాధకరం - జువ్వాడి నర్సింగరావు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్ (జూలై24)**



విద్యార్థులపై జరిగిన దాడులు బాధాకరమని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని పాతబస్టాండ్లో రాజ్యాంగ రక్షణ దళ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, ఎస్ ఐ ఆర్ కోరుట్ల నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మానాల మోహన్ రెడ్డి, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి,వైస్ చైర్మన్ నవీన్,వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ, శాంతియుతంగా తమ హక్కుల కోసం నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని అన్నారు. విద్యార్థుల గొంతుకను అణచివేయాలని చేసే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు అయిన విద్యార్థుల హక్కులను పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని, కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థిల డిమాండ్ లను పరిష్కరించాలని కోరారు.

## శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి చేవెళ్ల కు బదిలీ

**ఘనంగా వీడ్కోలు పలికిన సిబ్బంది నాయకులు**

**శంషాబాద్. జూలై 24. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్గా దీర్ఘకాలంగా విధులు నిర్వహించిన నరేందర్ రెడ్డి చేవెళ్ల కు బదిలీ అయ్యారు . శుక్రవారం రిలీవ్ అయిన ఆయనకు పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందితోపాటు రాజకీయ నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు . పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనపై పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించి అందరి మన్ననలు అందుకున్న ఆయనను పలువురు కన్నీటితో వీడ్కోలు పలికారు. శంషాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్, పెద్ద షాపూర్ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, సుజాత వెంకటేష్ గౌడ్, ముచ్చింతల సర్పంచ్ సుభాష్, హీరేకర్ శివాజీ, జిల్లా శ్రీనివాస్, నాగం గిరి ముదిరాజ్ తదితరులు ఆయనకు శాలువా పూలమాలతో సన్మానించి వీడ్కోలు పలికారు.



## జనం మెచ్చిన నేత కేటీఆర్

**మమతలో ఘనంగా జన్మదిన వేడుకలు**

**పువ్వాడ ఆధ్వర్యంలో కేక్ కటింగ్.. అభిమానుల రక్తదానం**

**విజనరీ లీడర్కు శుభాకాంక్షల వెల్లువ**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 24**





తెలంగాణను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో ప్రపంచపటంలో నిలిపి, నవతరం ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన విజనరీ లీడర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మమత హాస్పిటల్ ఆవరణలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, అభిమానుల నడుమ సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి తమ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి పథంలో పరుగులు తీర్పించిన యువ నాయకుడు కేటీఆర్ ఐటీ, పరిశ్రమల రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టి, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నవతరం రాజకీయాలకు కేటీఆర్ ఒక దిక్సూచిలా నిలిచారని కొనియాడారు. పట్టుదల, భవిష్యత్ ప్రణాళిక, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న నాయకుడు కేటీఆర్ అన్నారు. ఆయన మరెన్నో ఏళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి రాష్ట్రాన్ని మరింత పురోగతి వైపు నడిపించాలి అని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ, దేవభక్తుని కిషోర్ బాబు, గొల్లపూడి రాంప్రసాద్, కూరాకుల వలరాజు, నాగండ్ల కోటి, పగడాల నాగరాజు, బి రెడ్డి నాగచంద్రారెడ్డి, బిక్కసాని ప్రశాంత లక్ష్మి, షేక్ మక్బుల్, కర్నాటి కృష్ణ, షేక్ షకీనా, వాంకుడోత్ సురేష్, కందాల వీరేంద్ర, ఉస్మాన్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, వెంకట్, తమ్మి రమేష్, పరిమళ ప్రవీణ్, షేక్ యూసుఫ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయం చేశారు.

## ఉద్యోగ విరమణ చేసిన రామ సుబ్బన్నకు ఘనంగా వీడ్కోలు సన్మానం - అరవింద్ కాలనీలో సన్మానించిన కాలనీవాసులు

**శంషాబాద్. జూలై 24. నేషనలిస్ట్ వాయిస్ .**



ఉద్యోగ విరమణ చేసిన రామసుబ్బన్నను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. శంషాబాద్ పట్టణంలోని రాల్లగూడ అరవింద్ కాలనీకి చెందిన రామసుబ్బన్న పెద్ద గోల్కొండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీకృష్ణ డ్రగ్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. శుక్రవారం ఆయన పదవీ విరమణ చేయడంతో కాలనీవాసులు ఆయనను శాలువా పూలమాలతో సన్మానించారు . శేష జీవితం కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా గడపాలని ఆశిస్తున్నట్లు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిళ్ళ అర్జున్ యాదవ్ తెలిపారు. ఆయన అనుభవాన్ని కాలనీ అభివృద్ధికి వినియోగించాలని కోరారు. పదవీ విరమణ చేసిన ఆయనను కాలనీవాసులందరూ సన్మానించి ఆప్యాయంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిళ్ళ అర్జున్ యాదవ్ తో పాటు ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, కోశాధికారి సత్తా జి, మాజీ ప్రెసిడెంట్ జై కృష్ణ , అడ్వైజర్ జే వేణు, ఎం శివారెడ్డి, రాపోలు వెంకటేష్, బాలా చారి, భీష్మాచారి, సురేందర్ రెడ్డి, లక్ష్మయ్య , హనుమంతు, బ్రహ్మాచారి, శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పెట్రోల్ సాయి, వినయ్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం, వాహనాలు స్వాధీనం

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 24**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, నేరాలను అరికట్టడం, ప్రజలకు భద్రత కల్పించడం లక్ష్యంగా ఆలేరు పట్టణంలో భారీ స్థాయిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని యాదాద్రి డివిజన్ డీఎస్పీ పి. శ్రీనివాస్ నాయుడు, ఆలేరు టౌన్ సీఐ యలాద్రి పర్యవేక్షించగా, ఐదుగురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, 15 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, సాయుధ రిజర్వు పోలీసులు, ప్రత్యేక ఆపరేషన్స్ బృందం, సాంకేతిక విభాగాల సిబ్బంది, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు, పట్టణాన్ని లోపలి, బయటి భద్రతా బృందాలుగా విభజించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు, పట్టణంలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో వాహన తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేశారు, అలాగే ఇంటింటి తనిఖీలు, వ్యక్తుల ధృవీకరణ కార్యక్రమాలు చేపట్టారు, ఇద్దరు రౌడీషీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి ప్రవర్తన, కార్యకలాపాలపై కౌన్సెలింగ్ నిర్వహించారు, మరో 10 మంది అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి, వారి వివరాలను పోలీసుల డిజిటల్ ధృవీకరణ పరికరాల ద్వారా పరిశీలించారు, తనిఖీల సందర్భంగా 50 లీటర్ల అక్రమ మద్యం, చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని 8 ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు, 31 ద్విచక్ర వాహనాలు, రెండు నాలుగు చక్రాల వాహనాలు, మూడు మూడు చక్రాల వాహనాలను ధృవీకరణ కోసం స్వాధీనం చేసుకున్నారు, ఈ సందర్భంగా డీఎస్పీ పి. శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ, జిల్లాలో నేరాల నియంత్రణ, సంఘవ్యతిరేక శక్తులపై నిరంతర నిఘా, ప్రజల భద్రతను మరింత పటిష్ఠం చేయడానికి ఇలాంటి ఆకస్మిక కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా కొనసాగిస్తామని తెలిపారు, ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాల గురించి సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100, 112కు వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.




# యాదాద్రి భువనగిరిలో ఆపరేషన్ ముస్కాన్ కన్వర్జెన్స్ సమావేశం

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 24**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో భువనగిరిలోని ఎస్పీ కార్యాలయంలో "ఆపరేషన్ ముస్కాన్" కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు, జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశానికి అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు,సమావేశంలో జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్‌ను సమర్థవంతంగా అమలు చేయడం, తప్పిపోయిన మరియు సంరక్షణ అవసరమైన చిన్నారులను గుర్తించడం, రక్షించడం, పునరావాసం కల్పించడం, అలాగే సంబంధిత శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు, చిన్నారుల భద్రత, సంక్షేమం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు, ఈ సమావేశంలో డీసీఆర్‌బీ సీఐ హనుమంత్ నాయక్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ జయశ్రీ, సీడబ్ల్యూసీ సభ్యుడు దశరథ, ఎన్జీవో ప్రతినిధి సోమ నర్సయ్య, భరోసా ఎస్ఐ సంధ్య తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, తప్పిపోయిన పిల్లల సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి, ఆపరేషన్ ముస్కాన్ విజయవంతానికి సహకరించాలని కోరారు.



# ప్రగతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యానగర్ సిరిసిల్లలో ఘనంగా బోనాల పండుగ

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 24**

పాఠశాల కరస్పాండెంట్ ఎం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బోనాలు అనగా భోజనము ఆహారము అని అర్థము ముఖ్యంగా ఈ బోనాల పండుగను తెలంగాణలో గాని రాయలసీమలో గాని జరుపుకోవడం జరుగుతుంది ఇది హైదరాబాదు సికింద్రాబాద్లో ముఖ్యంగా ఎక్కువగా జరుపుకుంటారు మహంకాళి దేవిని ఆషాడ మాసంలో పూజించడం జరుగుతుంది . ఆషాడ మాసంలో వర్షాలు బాగా కురిసి చెరువులు కుంటలు నిండి క్రిమి కీటకాలు ఎక్కువగా వాపిస్తాయి కాబట్టి అవి వ్యాపించకుండా అమ్మవారికి కాళ్లకు చేతులకు పసుపును కుంకుమను పూయడం జరుగుతుంది ఈ పండుగ ద్వారా ప్రకృతిని గౌరవించడం పూజించడం ఈ పండుగ సైన్సు కు ప్రకృతికి సంబంధం ఉంది అని చెప్పుకోవచ్చు దేవినిమెట్టినింటి నుండి పుట్టింటికి తీసుకుపోగా తల్లిని రక్షించేందుకు పోతరాజులు వేషధారణ తోటి ఈరగోల ద్వారా ధరించినటువంటి నిమ్మకాయలు ధరించినటువంటి వేషధారణ తోటి తీసుకపోవడం జరుగుతుంది నైవేద్యంలో పాలు పెరుగు బెల్లము కలిపిన బోనమును నెత్తి పైన తీసుకొని అమ్మవారికి సమర్పించడం జరుగుతుంది బోనంకు కుంకుమ పసుపు బొట్టులు పెట్టి వేపాకుతో అల్లిన జడ ద్వారా అలంకరణ చేయడం జరుగుతుంది అమ్మవారికి ఎటువంటి ఆటంకం కలుగకుండా కాళ్లకు చేతులకు పసుపు పూసి తీసుకెళ్లడం జరుగుతుంది అమ్మవారిని డప్పు లు వాయిద్యాలతో వీధుల్లో తీసుకెళ్లి అమ్మవారికి బోనము సమర్పించడం జరుగుతుంది ముఖ్యంగా దీని ఉద్దేశము వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# 29 30 వార్డు లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వార్డు కమిటీల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూరదేవరాజు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జూలై 24**

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు సూరదేవరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాభిప్రాయం ద్వారా వార్డు అధ్యక్షులు ఎన్నుకోబడతాయాన్నారు ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించలన్నారు. ఎవరికైనా ఆరోగ్య సమస్య లు ఏర్పడి ప్రయివేటు ఆసుపత్రి లలో అధిక బిల్లులు అయితే వారికి ధైర్యం ఇచ్చి భాధ్యత తో సి ఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించలన్నారు పేద ప్రజలకు మనం చేసిన సహాయం ఎప్పటికి మరిచిపోరు కాబట్టి ప్రతి రోజు వార్డు లలో ఏ సమస్య ఉన్న నా కొడుకు ఉన్నాడన్న ధైర్యం కలగాలి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానికుడినే గెలిపించుకోవాలన్నారు. కేటీర్ సంగతి అందరికి తేలిసిందే ఆనాడు వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో వార్డు వార్డు తిరిగి ఏమన్నాడో అందరికి తెలుసు కౌన్సిలర్ లను చూసి ఓట్యాకండి నన్ను చూసి ఓటేయండి మీ సమస్య తీర్చడానికి వారంలో రెండు రోజులు సిరిసిల్ల లోనే ఉంటా అన్నాడు. ఉంటున్నాడా సిరిసిల్ల ప్రజలు ఆలోచించాలి అదే శాసనసభ్యులఎన్నికల్లో మన ప్రాంతం వాడు మన వాడు ఉంటే కష్టం వచ్చిన అభివృద్ధి కావాలన్న ఏ సమస్య ఉన్న ఇంటికి వచ్చి అడిగి చేయించుకునే నాయకుడు కావాలి అందుకే ముందుగా వార్డు లలో వార్డు అధ్యక్షులు ప్రజాభిప్రాయం ప్రకారం ఎన్నుకోవడం జరుగుతుంది. కొందరికి ఆశించిన స్థానం రాకపోవచ్చు అయినా మన పార్టీ మన కాంగ్రెస్ అని ముందుకు వెళితే విజయం సాధిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమరం శ్రీనివాస్, బాలరాజు,బూట్ల అనిల్, బూట్ల వేంకటేశం, బచ్చు ప్రసాద్, రాకేష్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు వార్డు ఎన్నికల అప్పుడే కేటీఆర్ కు వార్డులు గుర్తుకొస్తాయా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీ మర్చిపోయావా కేటీఆర్ వారంలో రెండు రోజులు సిరిసిల్లలో ఉంటా మీ సమస్యలను తీరుస్తానని చెప్పిన మాట మర్చిపోయావా అని ప్రశ్నించారు, సిరిసిల్ల పట్టణంలో దాదాపు లక్ష ఓట్లు ఉన్నాయని స్థానిక సిరిసిల్ల నుండే స్థానిక నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు. సిరిసిల్ల శాసనసభ్యునిగా గెలిచి హైదరాబాద్లో ఉండే నాయకుడు మనకు అవసరమా మనకు ఏదైనా బాధ వస్తే మనం



ఎవరితో చెప్పుకోవాలి కాస్త ఆలోచించండని రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా సిరిసిల్ల నుండి ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిని ప్రజా సమస్యలపై స్పందించే వ్యక్తిని నిత్యం మనకు అందుబాటులో వ్యక్తిని మనం ఎన్నికల్లో ఓటేసి గెలిపించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూర్య దేవరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమారం శ్రీనివాస్ బూట్ల అనిల్ బూట్ల వెంకన్న బచ్చు ప్రసాద్ రాకేష్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

## రాజన్న సిరిసిల్లలో ఇంటర్, డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం

## ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జూలై 24**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు, నీట్ (చీజుజు) పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు నిరసనగా ఇంటర్, డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం అయిందని తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని, సుమారు 21 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుంచి 2026 వరకు మొత్తం 142 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి, వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి వారిపైనే అణచివేత ధోరణిని అవలంబిస్తోందని మండిపడ్డారు. నీట్ పరీక్షలను నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా)ని వెంటనే రద్దు చేసి, పారదర్శకమైన మరియు విశ్వసనీయమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్




చేశారు.అదేవిధంగా ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై టియర్ గ్యాస్ ప్రయోగించడం, లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కే చర్య అని తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.ఈ కర్కశమైన బీజేపీ ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించిన ఆయన, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఇట్టి విద్యాసంస్థల బంద్ విజయవంతం కు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్, ఆర్ఎస్ఎఫ్ రాష్ట అధ్యక్షులు అంగురి రంజిత్ మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జశ్వంత్ , సాయితేజ, రాకేష్, హరీష్, వివేక్, స్నేహిత, సంజన, హరిణి, విద్య, మని, ప్రదీప్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# 26న వురిమళ్ల సునంద ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 24 :**



ఈ నెల 26న ప్రముఖ రచయిత వురిమళ్ల సునంద ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, అక్షరాల తోవ సాహిత్య సంస్థ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసురోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయురాలిగా, పాఠ్య పుస్తక రచయితగా, బాలసాహితీవేత్తగా, రచయితగా వురిమళ్ల సునంద పేరొందారని తెలిపారు. తను పని చేసిన ప్రతి పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తన సోదరి జ్ఞాపకార్థం బహుమతులు అందచేసేవారని, బాలకవులను తయారు చేశారని పేర్కొన్నారు. అనేక మార్లు విద్యార్థుల్లో దాగి వున్న సాహిత్య ప్రతిభను వెలికి తీసి వారి రచనలను తన సొంత ఖర్చుతో పుస్తకాలుగా ముద్రించారని తెలిపారు. వురిమళ్ల ఫౌండేషన్‌ను స్థాపించి అటు బాలసాహిత్యాన్ని, ఇటు వర్ధమాన కవులను పోత్సహిస్తూ సాహితీ సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. గత 8 సంవత్సరాలుగా వురిమళ్ల పద్మజ, వురిమళ్ల శ్రీరాములు స్మారకార్థం అంతర్జాతీయ స్థాయిలో కవితల, కథల పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేయడమే గాకుండా విజేతల రచనలను పుస్తకాలుగా ముద్రించారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధిప్రతిష్టులైన సాహితీ వేత్తలకు భోగోజు సముద్రమ్మ–పురుషోత్తం స్మారక పురస్కారం అందచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని తెలిపారు. అటు ఉపాధ్యాయురాలిగా, ఇటు సాహితీవేత్తగా వురిమళ్ల సునంద ఎనలేని సేవలు చేసి కీర్తిప్రతిష్టలు పొందారని, ఆమెతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకునేందుకు ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు, కవులు, రచయితలు హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ఎక్సైజ్ మెరుపు దాడులు!

## - నాటు సారా, పటిక విక్రయాలపై ఇద్దరు మహిళలపై కేసులు

## - లక్ష రూపాయల పూచీకత్తుతో బైండోవర్

**సుల్తానాబాద్, జూలై-24 నేషనలిస్ట్ వాయిస్**

ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ ఆదేశాల మేరకు శుక్రవారం సుల్తానాబాద్ ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నాటు సారా, పటిక విక్రయాలకు పాల్పడిన ఇద్దరు మహిళలపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ, పెగడపల్లి గ్రామానికి చెందిన జట్ పట్ వసంత అంతటి లక్ష్మిలను కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్ రాపెల్లి రాముడు ఎదుట హాజరుపరిచి, ఒక్కొక్కరిని లక్ష రూపాయల పూచీకత్తుపై బైండోవర్ చేసినట్లు తెలిపారు.అలాగే, వారి వద్ద నుంచి ఇరవై ఐదు కిలోల పటిక, ఎనిమిది లీటర్ల గుడుంబా నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.మండలంలో ఎవరైనా నాటు సారా తయారీ, విక్రయాలు లేదా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు కోటేశ్వర్, అనిల్, కవిత పాల్గొన్నారు..



# గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ గా కల్లేపల్లి జానీ బాధ్యతలు

**సుల్తానాబాద్, జూలై-24నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండో నూతన చైర్మన్‌గా కల్లేపల్లి జానీ శుక్రవారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. పాలకవర్గ సభ్యుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా సింగిల్ విండో సీఈఓ నబీద్దిన్ నూతన చైర్మన్ కల్లేపల్లి జానీకి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్, మాజీ సర్పంచులు, నాయకులు, పాలకవర్గ సభ్యులు జానీతో పాటు నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధి, సభ్యులకు మెరుగైన సేవలందించడంలో నూతన పాలకవర్గం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన చైర్మన్ కల్లేపల్లి జానీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నూతన వైస్ చైర్మన్ బండారి రమేష్ ,పాలకవర్గ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# పెబ్బేరు సంతలో జరుగుతున్న అక్రమాలపై కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన సిపిఎం జిల్లా కమిటీ

**పెబ్బేరు జులై 24 నేషనలిస్ట్ వాయిస్**

భారత కమ్యూనిస్టు (పార్టీ మార్క్సిస్ట్)సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరు సంతలో జరుగుతున్న అక్రమాలపై జులై 24 శుక్రవారం రోజు వనపర్తి జిల్లా కలెక్టర్ గారికి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ పెబ్బేరు సంతలో గత సంవత్సరం 2025 జనవరి నుండి 2026 నేటి వరకు పురపాలక సంఘం నుండి టెండర్ లేకుండానే కొంతమంది కాంట్రాక్టర్లు పురపాలక సంఘం పేరుతో రసీదులు ముద్రించి పురపాలక సంఘం అధికారులకు సంబంధం లేకుండానే సంతలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారు శనివారం వారాంతపు సొంతలో ఒకరోజు 12 లక్షల నుంచి 14 లక్షల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారు గత సంవత్సరం నుండి ఇప్పటికీ సంతలో 10 కోట్ల 82 లక్షల రూపాయలు వసూలు చేశారని ఇందులో పురపాలక సంఘానికి రావలసిన 5కోట్ల 50 లక్షల రూపాయలు పురపాలక జమ చేయకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని యదేచ్ఛగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు ఘటిస్తున్న సంతా కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని డబ్బులు మొత్తం రికవరీ చేసే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డబ్బులు రికవరీ అయ్యే వరకు కలిసి వచ్చే వారిని కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు, జిల్లా కమిటీ సభ్యులు పరమేశ్వర చారి సిపిఎం మాజీ ఎంపీటీసీ జి బాలయ్య సిపిఎం నాయకులు ఊసన్న మన్యం తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల రాష్ట్ర అధ్యక్షుడిగా సింగారపు ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

**వరంగల్ జిల్లా జూలై 24, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి.**



తెలంగాణ రాష్ట్ర ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడిగా సింగారపు ప్రవీణ్ కుమార్ను జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సంఘ బాధ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ కోటి బీసీ భవన్‌లో రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ, సంఘ బలోపేతం, ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న హరీష్ వ్యక్తిగత కారణాల దృష్ట్యా అధ్యక్ష పదవి నుంచి వైదొలుగుతూ, సంఘ ప్రయోజనాల దృష్ట్యా లిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రటరీ)లిగా తన సేవలను కొనసాగించనున్నట్లు ప్రకటించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సింగారపు ప్రవీణ్ కుమార్ను రాష్ట్రంలోని జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సంఘ నాయకులు ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. నూతన రాష్ట్ర అధ్యక్షుడు సింగారపు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, పెండింగ్ సమస్యల పరిష్కారం, వేతనాల అంశం, సేవా నియమాల సాధన కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఆపరేటర్‌కు సంఘం అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరీష్, రాష్ట్ర ట్రెజరర్ భిక్షం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రణీత్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మన్యంకొండ, సరిత, సందీప్, అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు చెన్నారావు, సునీల్, శంకర్, సురేష్, తిరుపతి, ఓమ్ సురేష్, మౌలా సందీప్‌తో పాటు రాష్ట్ర సంఘ బాధ్యులు, జిల్లా అధ్యక్షులు మరియు పెద్ద సంఖ్యలో ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# జూలై 24న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల బంద్

**తుంగతుర్తి నేషనలిస్ట్ వాయిస్**



దేశవ్యాప్తంగా విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలు, నీట్ 2026 ప్రశ్నాపత్రం లీక్, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, విద్యా వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఎన్ ఎస్ యు ఐ తదితర విద్యార్థి సంఘాలతో కలిసి జూలై 24న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల బంద్‌కు పిలుపునిచ్చినట్లు విద్యార్థి సంఘాలు తెలిపారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మండల ఎస్ ఎఫ్ ఐ నాయకులు నల్లపు వేణు వర్మ మాట్లాడుతూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ విద్యార్థుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు మరియు ప్రజాస్వామ్యవాదులు ఈ బంద్‌కు పూర్తి మద్దతు తెలపాలని కోరారు. ప్రజాస్వామ్య నిరసనలకు లాఠీలు కాదు, సంభాషణే సమాధానమని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆయన చేసిన ప్రధాన డిమాండ్లు: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. నీట్ 2026 ప్రశ్నాపత్రం లీక్ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను వెంటనే రద్దు చేసి పారదర్శక పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ హక్కులను మరియు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పరిరక్షించాలి. నల్లపు వేణు వర్మ మాట్లాడుతూ, విద్యార్థుల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు ఇతర విద్యార్థి సంఘాలతో సమన్వయం చేసుకుని శాంతియుతంగా రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయడం జరిగింది. ఈ సమావేశంలో తుంగతుర్తి మండల విద్యార్థి నాయకులు నల్లపు వేణు వర్మ. వెంపటి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సగ్గం మురళి ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రవణ్ సైదులు అనిల్ లక్ష్మణ్ గోపి భరత్ పాల్గొన్నారు

# ట్రాలీ బ్యాటరీల చోరీ ముఠాపై పోలీసుల పంజా

## ఇద్దరు నిందితుల అరెస్టు.. చోరీ సొత్తు, ఆటో స్వాధీనం.. మరో వ్యక్తి పరారీలో

**వరంగల్ జిల్లా ప్రతినిధి, జూలై 24, ప్రజాశక్తి.**

నర్సంపేట పట్టణం లో ఇటీవల పాకాల రోడ్డులోని బండల దుకాణం వద్ద నిలిపి ఉంచిన రెండు గూడ్స్ ట్రాలీల నుంచి బ్యాటరీలను చోరీ చేసిన కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, చోరీకి గురైన రెండు బ్యాటరీలతో పాటు వాటిని తరలించేందుకు వినియోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసుల వివరాల ప్రకారం.. శుక్రవారం మహబూబాబాద్ రోడ్డులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక ఆటోలో ముగ్గురు వ్యక్తులు వస్తుండగా, పోలీసులను గమనించి అనుమానాస్పదంగా పారిపోయేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వెంటాడి ఇద్దరిని అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి అక్కడి నుంచి తప్పించుకున్నాడు. అదుపులోకి తీసుకున్న వారిని విచారించగా, ఇటీవల పాకాల రోడ్డులోని బండల దుకాణంలో ఉన్న రెండు గూడ్స్ ట్రాలీల బ్యాటరీలను దొంగిలించినట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిని ఎస్.కే. నాయాబ్ రసూల్ (ఎన్‌జీఓస్ కాలనీ), ముద్ధంగుల మహేష్ (వడ్డెర కాలనీ)గా గుర్తించారు. కేసులో నిందితుడైన ప్రవీణ్ పరారీలో ఉండగా, అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టినట్లు వెల్లడించారు. అరెస్టు చేసిన ఇద్దరు నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు తమ వాహనాలు, ట్రాలీలు, ఇతర విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



# కేంద్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై ఎన్ ఎస్ యు ఐ సమరభేరి

## వనపర్తి జిల్లాలో విద్యా సంస్థల బంద్ విజయవంతం.!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

దేశంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, వరుస పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (చీూఖ×) పిలుపు మేరకు నేడు వనపర్తి జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యు ఐ నాయకులు బీ. శ్రీకాంత్ , అనిల్ , శివ , అబ్రార్ , చరణ్ , ఎం డి నబీల్ , భాను , నరేష్ , శ్రీకాంత్ , కార్తీక్ , కిరణ్ , రాజేష్ , బి జి వి ఎస్ శివ నాయక్ ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ బి. మల్లేష్ జిల్లా కో కన్వీనర్ డి. వీరన్ననాయక్ జిల్లా నాయకులు కుమార్, భరత్, హరీష్, సంతోష్, వెంకటేష్, ఉదయ్, మహేందర్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి గణేష్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు దినేష్. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వంశీ. తదుతరులు పాల్గొన్నారు.




# రాయికల్ మున్సిపల్ కేంద్రంలో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో లోని రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

**నేషనలిస్ట్ వాయిస్ రాయికల్ జులై 24**

రాయికల్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ మరియు ఐటీ శాఖ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా రాయికల్ మున్సిపల్ కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ వారికి పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. . ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ ఛైర్మన్ కట్కం రవీందర్, వైస్ ఛైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, మండల మరియు పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలిగేటి అనిల్,ఆంజనేయ ఆలయ ఛైర్మన్ దాసరి గంగాధర్, కౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్, నాయకులు గోపి రాజారెడ్డి ,కొయ్యాడి మహిపాల్ రెడ్డి,బత్తిని భూమయ్య, నాగరాజు, భూమగౌడ్,గడ్డం గంగారెడ్డి,శ్రీరాముల సత్యనారాయణ, మారంపెల్లి సాయికుమార్, కన్నక మహేందర్, మండ రమేష్,రాజేందర్ గౌడ్, ఆదిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, మురళి, విష్ణు, రఘునాథ్, భూక్య లక్ష్మీ, సంతోష్ రావు,కోలరాజు, రాజేశ్వర్ రావు, అనుమల్ల సత్యం, గంగమల్లయ్య, లక్ష్మణ్, చిన్నా,రాజేందర్ రెడ్డి,శ్రీకాంత్,సత్యంగౌడ్, రవి గౌడ్, శ్రీను నాయక్, తిరుపతి, బిక్షపతి, అశోక్,రాంచంద్రం, వినోద్, మహేష్, అజ్జు, మహేందర్ యాదవ్, కోల రవి, నర్సయ్య, తిరుపతి రెడ్డి, కోక్కుల రంజిత్, శ్రీధర్, ఇంద్రాల లక్ష్మణ్, రాజేందర్, తిరుపతి, సత్యనారాయణ, నవీన్ మరియు భారీ సంఖ్యలో బి.ఆర్.యస్ శ్రేణులు పాల్గొన్నారు.



# విద్యార్థుల పై ఉపాధ్యాయుడు దాష్టికం

విద్యార్థులను చితకబాదిన ఉపాధ్యాయుడు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘటన

టెన్త్ లేదు ఇంటర్ లేదు డిగ్రీ లేదు

డైరెక్ట్ గా పీజీతో ఉపాధ్యాయుడుగా గత 15 సంవత్సరాలుగా కళాశాలలో ఉపాధ్యాయుడిగా పని, చేస్తున్న తరుణం

నేను మోనార్కని అధికారులు నన్నేమీ చేయలేరు

విద్యాశాఖ అధికారులకు మౌనమేల

బండి లక్ష్మణ్ ఉపాధ్యాయుడుని తక్షణమే సస్పెండ్ చేయాలని బాధిత కుటుంబాలు ఆవేదన

ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసిన విద్యార్థు ల కుటుంబీకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబ్యూరో**

**నేషనలిస్ట్ వాయిస్ జూలై 24.**

చుంచుపల్లి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయుడు విచక్షణ రహితంగా జ్ఞానాన్ని మరిచి విద్యార్థులపై పిడుగుద్దులతో విరుచుకుపడిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూనియర్ కళాశాలలో గురువారం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయ. కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న రేపాక ఆదిత్య వల్లపు ఆదిత్య మూడు రోజుల క్రితం కళాశాలకు వెళ్లారు. పాఠాలు బోధించే ఉపాధ్యాయుడు బండి లక్ష్మణ్ తరగతి గదిలో నవ్వుతున్నార నీ అక్కసుతో ఒక్కసారిగా విద్యార్థులను అందరు చూస్తుండగానే చితక బాదాడు. దీంతో విద్యార్థులు ఇంటికి వెళ్లి మూడు రోజులు పాటు కళాశాలకు రాకుండా అనారోగ్యం పాలై మంచాన పడ్డారు. విద్యార్థుల పరిస్థితిని చూసి వారి కుటుంబ సభ్యులు ఆరా తీయగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది తరగతి గదిలో ఉపాధ్యాయుడు ఇష్టానుసారంగా పిడుగుద్దుల తో విపరీతంగా కొట్టాడని కుటుంబీకులకు చెప్పడంతో విషయం తెలుసుకున్న విద్యార్థుల కుటుంబీకులు గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి జరిగిన విషయంపై తక్షణమే ఆ ఉపాధ్యాయుడు పై చర్య తీసుకోవాలని సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ కత్తి రమేష్ కు వినతిపత్రం అందించారు. దీంతోపాటు చదువుకునేందుకు వస్తున్న పిల్లలను ఇంత దారుణంగా ఎందుకు కొట్టారని సంబంధిత ఉపాధ్యాయిని తరగతి గదిలో నిలదీశారు. దీంతో ఉపాధ్యాయుడు బండి లక్ష్మణ్ సమాధానం ఇస్తూ ఇష్టానుసారంగా విద్యార్థులు అల్లరి చేస్తున్నారని కొట్టానని విద్యార్థులు కొట్టడం తాను చేసిన తప్పిదమైనని తెలిపారు. విద్యార్థులు తరగతి గదులు అల్లరి చేస్తుంటే సంబంధిత ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేయాలని మీరు ఎందుకు పిల్లలపై చేయి చేసుకున్నారని కుటుంబీకులు పెద్ద ఎత్తున గొడవకు దిగారు ఈ విషయంపై ఉపాధ్యాయుడు బండి లక్షలు పై చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రిన్సిపాల్ కు వినతిపత్రం అందించారు. అవసరమైతే న్యాయం కోరుతూ పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించి వెళ్లారు.

# కళాశాలల బంద్ విజయవంతం

**నేషనలిస్ట్ వాయిస్ రాయికల్ జులై 24**

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జ్ లతో గాయపడిన విద్యార్థులకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం ఎన్ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్ బందు పిలుపుమేరకు రాయికల్ పట్టణంలోని జూనియర్ కళాశాలల బందు విజయవంతమైంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కి కారకులైన వారిపై అదేవిధంగా లీకేజ్ గా నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ కేంద్రంగా విద్యార్థులు జంతర్ మంతర్లో ధర్నా చేస్తుంటే విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అత్యంత దారుణమని బాధను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్,మున్సిపల్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కాంగ్రెస్ నాయకులు అల్లే పురుషోత్తం, సుధ వేణి మురళి గౌడ్,అనుమండ్ల తేజ,కాశ వేణి రాజేష్,గట్టు నవీన్,పడిగెల నరసింహ,కొత్తపెల్లి అరవింద్, శ్రీరాముల సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# సూగూరు గ్రామంలో నూతన బస్టాండ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ యాదమ్మ పరశు రాం, మజీ సర్పంచ్ కాటమోని రాజశేఖర్ గౌడ్

**పెబ్బేరు జులై24 నేషనలిస్ట్ వాయిస్**




వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని సూగూరు గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ కాంట్రాక్టర్ కీర్తిశేషులు మల్లయ్య సతీమణి కీర్తిశేషులు ఈశ్వరమ్మ గారి జ్ఞాపకార్థం గ్రామంలో నూతన బస్టాండ్ నిర్మించడం జరిగింది. సొంత డబ్బులతో వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు హరి శంకర్, సాగర్ నిర్మించడం జరిగింది. ఈరోజు మల్లయ్య మూడో వర్ధంతి సందర్భంగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూగూరు సర్పంచ్ యాదమ్మ పరశురాం మరియు మాజీ సర్పంచ్ కాటమోని రాజశేఖర్ గౌడ్ మరియు మాజీ సర్పంచ్ పి వెంకట్ స్వామి, నాయకులు కురుమూర్తి, ఉపసర్పంచ్ హుస్సేన్, ఎలక్ట్రికల్ డి ఈ రమేష్ శర్మ, ఎక్స్ ఎంపిటిసి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సితార వెంకటేశులు, ఎం హనుమన్ యాదవ్, రాముడు ఎల్ఐసి, అప్పరాల శీను, పెద్ద బూది శ్రీనివాసులు, కురుమూర్తి సాగర్, పులి సాగర్, నరేష్ చారి, రాము సాగర్, డీలర్ వెంకటయ్య, సోమరాజు మరియు కుటుంబ సభ్యులు కూతురు లీలావతి గారు వైఫ్ ఆఫ్ శ్రీనివాస, పి వెంకటేష్ సాగర్, వెంకట్ సాగర్, తదితరులు పెద్ద ఎత్తున సూగూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోరింటాకు అలంకరణలో వాసవి మాత దర్శనం.

**పెబ్బేరు జులై24 నేషనలిస్ట్ వాయిస్**

ఆషాడమాసం రెండో శుక్రవారం సందర్భంగా మహిళలు చేతులకు అందంగా ధరించే గోరింటాకు అలంకరణలో పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కిట్టు స్వామి తెల్లవారుజామునే అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసి గోరింటాకుతో విశిష్టంగా అలంకరణ చేశారు. అనంతరం మహా మంగళహారతి నీరాజనం ఇచ్చి, తీర్థ, ప్రసాదాలను వితరణ చేశారు. అనంరతం పట్టణ ఆర్యవైశ్య మహిళలు చిన్నమ్మవారి (ఉత్సవమూర్తి)ని సైతం గోరింటాకుతో అలంకరించారు. ప్రతి ఒక్కరు గోరింటాకు పెట్టుకొని సంబరం జరుపుకొన్నారు. దాతలు ఇల్లూరి సత్యనారాయణ, సంధ్యారాణి దంపతులు, వారి కుమారుడు కార్తీక్ కుమార్, నరహరి బుచ్చయ్య, స్వరాజ్యం దంపతుల సహకారంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్న ప్రసాద వితరణ చేశారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్య మహిళలు, పురుషులు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు పుణ్యక్షేత్రానికి వెళ్లి జోగులాంబ అమ్మవారికి పట్టుచీర, సారె ను సమర్పించి అమ్మవారిని దర్శించుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656